ప్రభాత
తెలుగు దినపత్రిక
jayabheridaily.com

# జయభేరి

ప్రజల పక్షాన అక్షర యజ్ఞం

సంపుటి : 01
సంచిక : 182
పేజీలు : 6
వెల : 4

మల్కాజిగిరి
శుక్రవారం, 02-02-2024



జయభేరి దినపత్రిక, జయభేరి ఛానల్ లో నిఖార్సైన జర్నలిస్టులుగా నిలబడాలనుకుంటున్నారా?
ఆసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం
అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత
email: jayabherinews@gmail.com,
www.jayabheridaily.com
Call me: 9391 544 889


## జయభేరి అక్షర తూటా



తెలంగాణ వచ్చినంక దళితుడిని
ముఖ్యమంత్రి చేస్తా అన్న కల్వకుంట్ల చంద్రశేఖర రావు...
దళితున్ని ముఖ్యమంత్రి చేయకపాయే...

కానీ విధి విచిత్రం
కాలం శరవేగంగా దూసుకెళ్తోంది
అనడానికి ఎంత విధి విచిత్రం విధి విలాసం
ఆడిందో చూసినవా కేసీఆర్

దళిత స్పీకర్ ముందు నిలబడి
ఎమ్మెల్యేగా ప్రమాణస్వీకారం చేయాల్సిన
అవసరం ఏర్పడింది..

ఇప్పుడైనా అర్థమైందా
ఇదే ప్రజాస్వామ్యం అంటే...

...కడారి శ్రీనివాస్
సీనియర్ జర్నలిస్ట్


మీ మాటల తూటాలను మాకు పంపండి...
మా 'జయభేరి అక్షర తుటా' తో జతవుతుంది.
+91 9391 544 889


# వచ్చే ఐదేళ్లు అభివృద్ధికి స్వర్ణయుగం

- టూరిస్ట్ హబ్గా లక్షద్వీప్
- కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్
- బడ్జెట్ లో ముఖ్యాంశాలు
- ఆదాయపన్ను వర్గాలకు లభించని ఊరట



3 లో

## రూ.47.66 లక్షల కోట్లతో మధ్యంతర బడ్జెట్

**జయభేరి, న్యూ ఢిల్లీ ఫిబ్రవరి 1**

కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ గురువారం పార్లమెంట్లో మధ్యంతర బడ్జెట్ను ప్రవేశపెట్టారు. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వం లోని ప్రభుత్వానికి ఇదే చివరి బడ్జెట్. కేంద్ర బడ్జెట్లో వివిధ శాఖలు, పథకాలకు కేటాయింపులు చేశారు. బడ్జెట్ పరిమాణం మొత్తం రూ.47.66లక్షల కోట్లు కాగా.. వివిధ మార్గాల ద్వారా ఆదాయం రూ.30.80లక్షలకోట్లుగా అంచనా వేశారు. బడ్జెట్ ప్రసంగం సందర్భంగా ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ గత 10 ఏళ్లలో ఆర్థిక వ్యవస్థలో ఎంతో అభివృద్ధి జరిగిందన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోనే ఇది సాధ్యమైందన్నారు. ఆయన ప్రధాని అయ్యాక ఎన్నో సవాళ్లు ఎదురయ్యాయని.. సబ్కా సాథ్, సబ్కా వికాస్ మంత్రంతో ప్రభుత్వం సవాళ్లను ఎదుర్కొన్నట్లు వివరించారు.

**బడ్జెట్లో వివిద శాఖలు..**
**పథకాలకు కేటాయింపుల ఇలా..**

మౌలిక వసతుల రంగానికి
రూ.11.11లక్షల కోట్లు
రక్షణశాఖకు రూ.6.2లక్షల కోట్లు
రైల్వేశాఖకు రూ.2.55లక్షల కోట్లు
హోంశాఖకు రూ.2.03లక్షల కోట్లు

మిగతా 2 లో

# ఆకాశమే హద్దుగా అభివృద్ధి



**జయభేరి, న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1**

2047 నాటికి భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మారుస్తామని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. గురువారం మధ్యంతర బడ్జెట్ ప్రవేశపెట్టే క్రమంలో నిర్మలా కీలక వ్యాఖ్యలు చేశారు. 'ఇటీవల భారత ఆర్థిక వ్యవస్థలో చాలా మార్పులు వచ్చాయి. 2014లో ప్రధాని మోదీ అధికారం చేపట్టినప్పుడు అనేక సవాళ్లు ఎదురయ్యాయి. ఆర్థిక వ్యవస్థ బలోపేతమై ప్రజలకు ఉపాధి లభించేలా ప్రజా ప్రయోజనాల కోసం అనేక కార్యక్రమాలు, పథకాలు రూపొందించారు. అన్ని వర్గాలు, ప్రజలందరి సమ్మిళిత వృద్ధి, అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి సారించింది. 2047 నాటికి భారత్ ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దుతాం.' అని పేర్కొన్నారు.మధ్యంతర బడ్జెట్ని ప్రవేశపెట్టే క్రమంలో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కీలక వ్యాఖ్యలు చేశారు. మొదటి నుంచి ప్రభుత్వం సబ్కా సాథ్ సబ్ కా వికాస్ లక్ష్యంతోనే తమ ప్రభుత్వం పద్దుని ప్రవేశ పెడుతోందని స్పష్టం చేశారు. అందుకే రెండోసారి కూడా తమ ప్రభుత్వాన్ని భారీ మెజార్టీతో గెలిపించారని తేల్చి చెప్పారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగానే పదేళ్లుగా ప్రభుత్వం పని చేస్తోందని తెలిపారు. ఈ పదేళ్లలో పేదలకు ఇళ్ల నిర్మాణ విషయంలోనూ ఎంతో పురోగతి సాధించామని వివరించారు. సామాజిక న్యాయం కేవలం నినాదంగా మిగిలిపోకుండా నిజం చేశామని అన్నారు. అర్హులందరికీ సామాజిక న్యాయం చేయడమే సెక్యులరిజం అని తేల్చి చెప్పారు. అన్ని ప్రాంతాల అభివృద్ధే లక్ష్యంగా

మిగతా 2 లో



## ఎమ్మెల్యేగా కేసీఆర్ ప్రమాణం

**జయభేరి, హైదరాబాద్, ఫిబ్రవరి 1**

మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేశారు. కేసీఆర్ చేత స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ప్రమాణ స్వీకారం చేయించారు. బాత్ రూంలో జారి పడటంతో తుంటికి గాయమైన కేసీఆర్ స్టిక్ సాయంతో మెల్లగా నడుస్తున్నారు. కొత్ బెంజ్ కారులో వచ్చిన ఆయనకు అసెంబ్లీ వద్ద పార్టీ నేతలు స్వాగతం పలికారు. సీఆర్ వెంట బీఆర్ఎస్ నేతలు హరీష్ రావు, పల్లా రాజేశ్వరరెడ్డి, పోచారం శ్రీనివాస్ రెడ్డి, మధుసూదనాచారి, మల్లారెడ్డి, పలువురు ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు ఉన్నారు. కేసీఆర్ తన చాంబర్ లో ప్రత్యేక పూజల అనంతరం స్పీకర్ కార్యాలయంకు వెళ్లి ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేశారు.

అసెంబ్లీ ఎన్నికల ఫలితాల అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడింది. ఆ వెంటనే ప్రమాదవశాత్తూ కేసీఆర్ గాయపడటంతో ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేయలేదు. తుంటి ఎముక మార్పిడి శస్త్రచికిత్స అనంతరం ఆరు నుంచి ఎనిమిది వారాలు విశ్రాంతి తీసుకోవాలని వైద్యులు సూచించారు. దీంతో ఆయన రెండు నెలలుపాటు గజ్వేల్ వ్యవసాయ క్షేత్రంలో విశ్రాంతి తీసుకుంటున్నారు. ఇప్పుడిప్పుడు కర్ర సాయంతో వైద్యుల పర్యవేక్షణలో నెమ్మదిగా నడుస్తున్నారు. దీంతో ఎమ్మెల్యేగా ప్రమాణం చేయాలని కేసీఆర్ నిర్ణయం తీసుకున్నారు. మధ్యాహ్నం 12గంటల ప్రాంతంలో కేసీఆర్

మిగతా 2 లో



## ఏడేళ్ల చిన్నారి రేప్ కేసులో ముగ్గురికి జీవితఖైదు

- బలోడా బజార్ జిల్లాలో ఫాస్ట్ ట్రాక్ కోర్టు కీలక తీర్పు

**జయభేరి, బలోడా ఫిబ్రవరి 1:**

చత్తీస్గఢ్లోని బలోడా బజార్ జిల్లాలో ఫాస్ట్ ట్రాక్ కోర్టు కీలక తీర్పు ఇచ్చింది. ఏడేళ్ల చిన్నారిని రేప్ చేసిన కేసులో ముగ్గురు నిందితులకు జీవితఖైదు శిక్షను విధించింది. 2021లో జరిగిన రేప్, మర్డర్ కేసులో ఓ నిందితుడి ఆ ఘటన సమయంలో 17 ఏళ్లు మాత్రమే ఉన్నాడు. అదనపు జిల్లా సెషన్స్ జడ్జి ప్రశాంత్ పరాషర్ ఈ ఆదేశాలను జారీ చేశారు. జనవరి 29వ తేదీన ఆదేశాలు ఇవ్వగా, బుధవారం ఆ తీర్పు కాపీని రిలీజ్ చేశారు. ఐపీసీ, పోక్సో, చట్టాల ప్రకారం నిందితులకు శిక్షను ఖరారు చేశారు.బలోడా బజార్ సిటీ సమీపంలో ఉన్న ఓ గ్రామంలో తన పక్కింట్లో చిన్నారి ఆడుకుంటున్న సమయంలో 17 ఏళ్ల వ్యక్తి ఆ అమ్మాయిని ఎత్తుకెళ్లి రేప్ చేశాడు. ఆ తర్వాత తన తల్లితో కలిసి ఆ చిన్నారిని హత్య చేశాడు. మరో నిందితుడితో కలిసి ఆ పాప మృతదేహాన్ని ఓ బావిలో పడేశాడు. చిన్నారి మృతదేహం దొరికిన తర్వాత పోలీసులు విచారణ చేపట్టి ముగ్గురిపై కేసు బుక్ చేశారు. ఈ కేసులో 29 మంది నుంచి సాక్ష్యాలు సేకరించారు.




## మేడారం వచ్చే భక్తులకు..

- పర్యావరణ రుసుము మినహాయింపు
- మంత్రి కొండా సురేఖ వెల్లడి

## మూడు స్థానాలపై కాంగ్రెస్ గురి

**జయభేరి, హైదరాబాద్, ఫిబ్రవరి 1:**




దేశ వ్యాప్తంగా ఆయా రాష్ట్రాల్లో ఖాళీ అవుతున్న రాజ్యసభ స్థానాలకు ఎన్నికలు నిర్వహించేందుకు కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది. తెలంగాణకు సంబంధించి ఖాళీ అవుతున్న మూడు రాజ్యసభ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. ఈ మూడు రాజ్యసభ స్థానాల్లో అసెంబ్లీలో ప్రస్తుత బలాబలాలను పరిగణలోకి తీసుకుంటే కాంగ్రెస్ రెండు, బీఆర్ఎస్ ఒకటి దక్కించుకునే అవకాశముంది. కానీ కాంగ్రెస్ మూడు సీట్లూ కైవసం చేసుకునేందుకు పక్కా వ్యూహాలు రచిస్తోంది. ఇంతకీ కాంగ్రెస్ వ్యూహం ఏంటి? కాంగ్రెస్ ప్లాన్ వర్క్ అవుట్ అవుతుందా? తమ ఎమ్మెల్యేల బలం రెండు రాజ్యసభ సీట్లకు ఉన్నా.. మూడు రాజ్యసభ స్థానాలు మావే అని హస్తం నేతలు చెబుతుండటం తెలంగాణ రాజకీయాల్లో ఆసక్తికరంగా మారింది.తెలంగాణకు సంబంధించి ఏప్రిల్లో ఖాళీ అవనున్న మూడు స్థానాలను భర్తీ చేసేందుకు ఎన్నికల షెడ్యూల్ విడుదల అయింది. వీటి కోసం ఫిబ్రవరి 8న ఎన్నికల నోటిఫికేషన్ జారీ కానుంది. నామినేషన్కు చివరి తేదీగా ఫిబ్రవరి 15ను ఎన్నికల సంఘం ప్రకటించింది. నామినేషన్ల పరిశీలనకు ఫిబ్రవరి 16, నామినేషన్ల విత్ డ్రాకు ఫిబ్రవరి 20, ఎన్నికల నిర్వహణ ఫిబ్రవరి 27గా ఎన్నికల సంఘం ప్రకటించింది. తెలంగాణలో ఖాళీ అవుతున్న మూడు సీట్లనూ కైవసం చేసుకునేందుకు కాంగ్రెస్ నేతలు కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. దీని కోసం ప్రస్తుత రాజ్యసభ ఎన్నికల నిబంధనలను తమకు అనుకూలంగా వాడుకోవాలనే యోచనలో

మిగతా 2 లో



## రేవంత్ పాత మిత్రుడు

**జయభేరి, హైదరాబాద్, ఫిబ్రవరి 1**

ఒకరి తర్వాత ఒకరు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు హైకమాండ్ కు షాక్ ఇస్తున్నారు. తాజాగా మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి తాను త్వరలోనే సీఎం రేవంత్ రెడ్డిని కలుస్తానన్నారు. మల్లారెడ్డి అల్లుడు రాజశేఖర్ రెడ్డి కూడా మల్కాజిగిరి నుంచి ఎమ్మెల్యేగా ఉన్నారు. తెలంగాణ భవన్లో మీడియాతో చిట్చాట్ నిర్వహించారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం ముఖ్యమంత్రిని కలిస్తే తప్పేముంది అని ఆయన వ్యాఖ్యానించారు. రేవంత్ రెడ్డి తనకు పాత మిత్రుడని.. గతంలో ఇద్దరం టీడీపీలో కలిసి పనిచేసిన వాళ్లమే అని అన్నారు. చర్చకు తావులేకుండా కలిసే ముందు మీడియాకు సమాచారం ఇస్తా అని చెప్పుకొచ్చారు. తాము ఓడిపోతామని.. కాంగ్రెస్ గెలుస్తుందని కలలో కూడా ఊహించలేదని అన్నారు. ఓడిపోవడం తమకు షాక్ ఇయితే.. గెలవడం కాంగ్రెస్ కు షాక్ అన్నారు. అసెంబ్లీ ఎన్నికల ఫలితాల విషయంలో తాము ఇంకా షాక్లోనే ఉన్నామని చెప్పారు. ఆ షాక్ నుంచి ఒక్కొక్కరం మెల్లగా తేరుకుంటున్నామని

మిగతా 2 లో

▶▶ మొదటిపేజీ తరువాయి

## రూ.47.66 లక్షల కోట్లతో బడ్జెట్

వ్యవసాయం, రైతుల సంక్షేమానికి రూ.1.27లక్షల కోట్లు, గ్రామీణాభివృద్ధి శాఖకు రూ.1.77లక్షల కోట్లు, ఉపరితల రవాణా, జాతీయ రహదారుల నిర్మాణానికి రూ.2.78లక్షలకోట్లు. ఆహారం, ప్రజాపంపిణీ వ్యవస్థకు రూ.2.13లక్షల కోట్లు, రసాయనాలు, ఎరువుల కోసం రూ.1.68లక్షలకోట్లు, కమ్యూనికేషన్ రంగానికి రూ.1.37లక్షలకోట్లు, గ్రామీణ ఉపాధిహామీ పథకానికి రూ.86వేలకోట్లు, ఆయుష్మాన్ భారత్ పథకానికి రూ.7500కోట్లు, పారిశ్రామిక ప్రోత్సాహకాలకు రూ.6,200కోట్లు, సెమీ కండక్టర్లు, డిస్ప్లే ఎకో వ్యవస్థల తయారీకి రూ.6,903కోట్లు, సోలార్ విద్యుత్ గ్రిడ్కు రూ.8500కోట్లు

**స్వల్పంగా పెరిగిన వాణిజ్య గ్యాస్ సిలిండర్ల ధరలు**

మధ్యంతర బడ్జెట్ ప్రవేశపెట్టనున్న తరుణంలో ఫిబ్రవరి నెల ప్రారంభం కానుండటంతో చమురు కంపెనీలు గ్యాస్ సిలిండర్ ధరలను ప్రకటించాయి. వాణిజ్య గ్యాస్ సిలిండర్ల ధరలను స్వల్పంగా పెంచగా.. దేశీయ గ్యాస్ సిలిండర్ ధరలలో ఎలాంటి మార్పు లేదు. డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ ధరలను చివరగా ఆగస్టు 30న సవరించిన చమురు కంపెనీలు.. ఇప్పటి వరకు ఎలాంటి మార్పు చేయలేదు.

వాణిజ్య గ్యాస్ సిలిండర్ ధర స్వల్పంగా మారింది. దేశ రాజధాని ఢిల్లీలో వాణిజ్య గ్యాస్ సిలిండర్ ధర రూ. 14 పెరగగా, కోల్కతాలో రూ.18 పెరిగింది. హైదరాబాద్లో రూ. 17 పెరిగింది. విజయవాడలో రూ. 17 పెరిగింది. ముంబైలో రూ.15 పెరిగింది. చెన్నైలో రూ.12.50 పెరిగింది. ఆయా నగరాల్లో వాణిజ్య గ్యాస్ సిలిండర్ ధర పెరిగిన తరువాత రేట్స్ ఇలా ఉన్నాయి.

ఢిల్లీ రూ. 1769.50. ముంబై రూ. 1723.50. కోల్కతా రూ. 2047.00. విజయవాడలో రూ. 1934.50. చెన్నై రూ.1937.00. హైదరాబాద్ రూ. 2002.00.

**డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ ధరలు..**

డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ ధరలో ఎలాంటి మార్పు లేదు. దేశీయ సిలిండర్ల ధరల్లో వరుసగా ఆరోసారి ఎలాంటి మార్పు లేదు. తాజాగా లెక్కల ప్రకారం దేశ రాజధాని ఢిల్లీలో డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ ధర రూ.903. కోల్కతాలో ధర రూ.929గా ఉంది. ముంబై ప్రజలు గృహ గ్యాస్ సిలిండర్ ధర రూ.902.50 చెల్లించాలి. చెన్నైలో డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ ధర రూ.918.50. హైదరాబాద్లో రూ. 955.00, విజయవాడలో రూ. 927 చొప్పున ఉంది. కాగా, ఆగస్టు 30, 2023 తర్వాత డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ ధరలో ఎలాంటి మార్పు లేదు. ఆగస్టు 29న ప్రభుత్వం డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ ధరను రూ.200 తగ్గించింది. గ్రీన్ హైడ్రోజన్కు రూ.600కోట్లు

## ఆకాశమే హద్దుగా అభివృద్ధి

పద్దు ఉంటుందని హామీ ఇచ్చారు. ఆత్మనిర్భర భారత్ దిశగా దేశం దూసుకుపోతోందని అన్నారు. దేశ యువతకి భవిష్యత్పై భరోసా పెరిగిందని, ఆ ఆకాంక్షలకు తగ్గట్టుగానే తమ ప్రభుత్వం పని చేస్తుందని స్పష్టం చేశారు. మరోసారి భారీ మెజార్టీతో ప్రజలు తమని ఆశీర్వదిస్తారన్న నమ్మకముందని చెప్పారు. పేదలు, మహిళలు, యువతపైనే తమ ప్రభుత్వం ఎక్కువగా దృష్టి పెడుతోందని తేల్చి చెప్పారు నిర్మలా సీతారామన్. వాళ్ల ఆకాంక్షలకు అనుగుణంగా పని చేయడమే తమ ప్రాధాన్యత అని స్పష్టం చేశారు. "గత పదేళ్లలో దేశ ఆర్థిక వ్యవస్థ రూపురేఖలు మారిపోయాయి. సానుకూల దిశగా ఆర్థిక రథం సాగిపోతోంది. ప్రజల ఆశీర్వాదంతో 2014లో తొలిసారి ప్రధాని మోదీ నేతృత్వంలో ప్రభుత్వం ఏర్పాటైంది. ఆ సమయానికి సబ్ కా సాథ్ సబ్ కా వికాస్ అనేదే లేదు. ఆ విషయంలో ఎన్నో సవాళ్లు ఎదురయ్యాయి. కానీ మా ప్రభుత్వం ఈ లక్ష్యంతోనే పని చేసింది. ఆ సవాళ్లన్నింటినీ అధిగమించింది"

**నిర్మలా సీతారామన్, కేంద్ర ఆర్థిక మంత్రి**

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఆశా కార్యకర్తలకు, అంగన్వాడీలకు గుడ్న్యూస్ చెప్పారు. కేంద్ర ప్రవేశపెట్టిన ఆయుష్మాన్ భారత్ పథకంలో వీళ్లనూ అర్హులుగా చేరుస్తామని కీలక ప్రకటన చేశారు. అయితే...ఇందుకోసం ఎంత బడ్జెట్ ప్రవేశపెడుతున్నారన్నది మాత్రం వెల్లడించలేదు. గత బడ్జెట్లో ఈ స్కీమ్ కోసం రూ.7,200 కోట్లు కేటాయించారు. మొత్తంగా కేంద్ర కుటుంబ ఆరోగ్య సంక్షేమ శాఖ కింద రూ.88,956 కోట్లు కేటాయింపులు జరిగాయి. ఆయుష్మాన్ భారత్ పథకం కింద అర్హులందరికీ రూ.5 లక్షల మేర ఆరోగ్య బీమా అందిస్తారు. అంతే కాదు. ఈ కార్డ్ ద్వారా వాళ్లు వైద్యం చేయించుకునేందుకూ అవకాశముంటుంది. పైగా ఇది క్యాష్లెస్ సర్వీస్. ఈ పథకం కింద దేశవ్యాప్తంగా 30.6 కోట్ల కుటుంబాలకు లబ్ధి జరుగుతోందని కేంద్రం వెల్లడించింది. పథకం ప్రవేశపెట్టినప్పటి నుంచి ఇప్పటి వరకూ ఈ స్కీమ్ కింద దేశవ్యాప్తంగా 6.2 కోట్ల హాస్పిటల్ అడ్మిషన్స్ జరిగాయి. మొత్తంగా రూ.79,157 కోట్ల మేర నిధులు ఖర్చయ్యాయి. ఎలాంటి నగదు, పత్రాలు లేకుండానే ఈ లబ్ధి పొందేలా వెసులుబాటు కల్పించింది కేంద్రం. పదేళ్లలో రికార్డు స్థాయిలో మౌలిక వసతులు కల్పించామని అన్నారు నిర్మలా సీతారామన్. 11.8 కోట్ల మంది అన్నదాతలకు రకరకాల పథకాల ద్వారా లబ్ధి చేకూర్చామని వివరించారు. ప్రపంచమంతా ఆర్థిక పరంగా ఎన్నో సవాళ్లు ఎదుర్కొంటున్న సమయంలో భారత్ దిక్సూచిగా నిలిచిందని అన్నారు. ఇలాంటి సంక్షోభ సమయంలోనూ G20 సదస్సుని విజయవంతంగా పూర్తి చేయగలిగామని వెల్లడించారు. యూరప్ ఎకనామిక్ కారిడార్ నిర్మాణం చరిత్రాత్మక నిర్ణయం అని ప్రశంసించారు. యువతకు నాణ్యమైన విద్య అందించాలన్నదే ప్రధాని మోదీ లక్ష్యం అని వివరించారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకం కింద 70 వేల ఇళ్లు కట్టించి ఇచ్చామని స్పష్టం చేశారు. భారత్కి ఆకాశమే హద్దు అని తేల్చి చెప్పారు. స్కిల్ ఇండియా పథకం కింద 1.4 కోట్ల మంది యువతకు శిక్షణ అందించినట్టు వివరించారు నిర్మలా సీతారామన్. ప్రజల సగటు ఆదాయం 50% మేర పెరగడంతో పాటు ద్రవ్యోల్బణం తగ్గుముఖం పట్టిందని చెప్పారు.

## ఎమ్మెల్యేగా కేసీఆర్ ప్రమాణం

అసెంబ్లీకి చేరుకొని, శాసనసభాపక్ష నేతగా ఆయనకు కేటాయించిన చాంబర్ లో కేసీఆర్ ముందుగా పూజలు చేశారు. అనంతరం స్పీకర్ గడ్డం ప్రసాద్ ఛాంబర్ కు చేరుకొని మధ్యాహ్నం 12.40 గంటలకు కేసీఆర్ శాసన సభ్యుడిగా ప్రమాణ స్వీకారం పూర్తి చేశారు.అసెంబ్లీకి కేసీఆర్ వస్తున్నారన్న వార్త నేపథ్యంలో బీఆర్ఎస్, కేసీఆర్ అభిమానులు భారీ సంఖ్యలో అక్కడికి చేరుకున్నారు. దీంతో, అసెంబ్లీ వద్ద సందడి వాతావరణం నెలకొంది. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కేసీఆర్ గజ్వేల్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా విజయం సాధించారు. కేసీఆర్ అసెంబ్లీలో ప్రతిపక్ష నేతగా బాధ్యతలు చేపడతారా లేదా అన్న అంశంపై బీఆర్ఎస్ వర్గాల్లో రకరకాల ప్రచారం జరిగింది. ఆయన మెదక్ ఎంపీ సీటుకు పోటీ చేస్తారని అనుకున్నారు. రేవంత్ రెడ్డి సభా నాయకుడిగా ఉంటే ప్రతిపక్ష నేతగా ఉండటానికి కేసీఆర్ ఇష్టపడరని అనుకున్నారు. కానీ ఇటీవలి కాలంలో కేసీఆర్ కుమారుడు, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ .. కేసీఆర్ అసెంబ్లీకి వస్తారని ప్రకటిస్తున్నారు. ప్రతిపక్ష నేతగా కేసీఆర్ వస్తారని కాంగ్రెస్ సంగతి తేలుస్తారని అంటున్నారు. ఫిబ్రవరిలో పులి బయటకు వస్తుందని కేటీఆర్ తెలిపారు. ఆయన చెప్పినట్టుగానే.. ఫిబ్రవరి ఒకటో తేదీనే కేసీఆర్ అసెంబ్లీకి వచ్చారు. తర్వాత కేటీఆర్ చెప్పినట్లుగా రాజకీయం మారుతుందా లేదా అన్నది వేచి చూడాల్సి ఉంది.

## రేవంత్ పాత మిత్రుడు


అన్నారు. మల్కాజిగిరి ఎంపీగా పోటీ చేయడంపైనా స్పందించారు. మల్కాజిగిరి ఎంపీగా తననే పోటీ చేయమన్నారని.. కానీ తాను మాత్రం తన కుమారుడు భద్రారెడ్డికి టిక్కెట్ ఇవ్వాలని కోరుతున్నానన్నారు. టికెట్ ఎవరికిచ్చినా బీఆర్ఎస్ గెలుపు కోసం ప్రచారం చేస్తా అని అన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు మల్లారెడ్డి దూకుడుగా ఉండేవారు. రేవంత్ రెడ్డిపై ఘాటు విమర్శలు చేసేవారు. తొడకొట్టేవారు. అయితే ఇప్పుడు రేవంత్ రెడ్డి సీఎం కావడంతో ఆయన అవన్నీ మర్చిపోయి.. తాము దోస్తులమని చెబుతున్నారు. మల్లారెడ్డిపై అనేక భూదందాల ఆరోపణలు ఉన్నాయి. పలు కేసులు కూడా నమోదయ్యాయి. ఈ క్రమంలో ప్రభుత్వం వైపు నుంచి కక్ష సాధింపులు ఉంటాయన్న ఉద్దేశంతో ఆయన రేవంత్ రెడ్డికి అనుకూలంగా మాట్లాడుతున్నారన్న వాదన వినిపిస్తోంది. ఇటీవల బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు రేవంత్ రెడ్డితో మర్యాదపూర్వక భేటీలు నిర్వహించడం వివాదాస్పదమవుతోంది. ఇప్పటికే ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్యేలతో పాటు రాజేంద్రనగర్ ఎమ్మెల్యే కూడా ఇప్పటికే సీఎం రేవంత్ను కలిశారు. తర్వాత రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి కూడా కలిశారు. అందరిపై పార్టీ మార్పు వార్తలు వచ్చాయి. తాజాగా.. మరో ఎమ్మెల్యే మల్లారెడ్డి కలుస్తానని చెప్పడం ఆసక్తికరంగా మారింది. ఇటీవల బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు రేవంత్ రెడ్డితో మర్యాదపూర్వక భేటీలు నిర్వహించడం వివాదాస్పదమవుతోంది. ఇప్పటికే ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్యేలతో పాటు రాజేంద్రనగర్ ఎమ్మెల్యే కూడా ఇప్పటికే సీఎం రేవంత్ను కలిశారు. తాజాగా.. మరో ఎమ్మెల్యే మల్లారెడ్డి కలుస్తానని చెప్పడం ఆసక్తికరంగా మారింది.

---

కౌంటర్ విత్ కడారి శ్రీనివాస్

# రాజకీయాలు.. పోలీసులు...

**తెలంగాణ రాష్ట్రంలో పోలీసుల ప్రక్షాళన మునుపెన్నడూ లేని విధంగా తెలంగాణ కాంగ్రెస్ గవర్నమెంట్ తీసుకుంది. ఏకంగా రాష్ట్ర పోలీస్ అధికారి శ్రీనివాస్ రెడ్డి పంజాగుట్ట పోలీస్ స్టేషన్ లో ఉన్న మొత్తం పోలీసు సిబ్బందిని దాదాపు 85 మందిని ఒకేసారి బదిలీ చేసింది. అంతేకాదు వారికి ఎక్కడ కూడా పోస్టు ఇవ్వలేదు. అంటే ఇంతటి తీవ్రమైన నిర్ణయానికి పోలీస్ బాస్ ఎందుకు వచ్చినట్టు? ఉన్నతాధికారులకు అసలేం తెలిసింది...? పోలీసు ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఏముంది? రాజకీయాలు పోలీసులు ఈ రెండు ప్రజల సంక్షేమం రక్షణ కోసం పని చేయాల్సిన తరుణంలో ఎందుకు ఆరోపణలు అవనిందల పాలవుతున్నారు? ఎన్నో సందేహాలు నివృత్తి చేసే క్రమంలో 'జయభేరి' సగర్వంగా అందిస్తున్న కౌంటర్ విత్ కడారి శ్రీనివాస్ సమగ్ర విశ్లేషణ...**




జయభేరి, హైదరాబాద్ :

తెలంగాణ రాష్ట్రంలోని హైదరాబాదులో పంజాగుట్ట ఈ పోలీస్ స్టేషన్లో కారణాలు ఏమైనప్పటికీ 85 మందిని ఎస్సై దగ్గర నుంచి హోంగార్డు వరకు అందరినీ ఏకబిగిన బదిలీ చేస్తూ నిర్ణయం తీసుకున్నారు పోలీస్ బాస్ శ్రీనివాస్ రెడ్డి. ఈ నేపథ్యంలో పలు అనుమానాలకు దారితీస్తున్న సందర్భం చోటుచేసుకుంది. పోలీసులను ఉన్నతాధికారులు ఇలాంటి ఆరోపణలు వచ్చినప్పుడు సస్పెన్స్ చేయడం పెద్ద పనిష్మెంట్ కాదు. ట్రాన్స్ఫర్ చేయడం వల్ల వారికి అలవెన్స్ లు అందుతాయి. ఈ రెండు కాకుండా పోలీసు వ్యవస్థలో తప్పు చేసిన వారు ఎంతటి వారైనా చట్టపరంగా వారిని ఎఫ్ ఐ ఆర్ చేసి శిక్షించాలి. అంతేకానీ సస్పెన్స్ చేసిన తర్వాత మరి కొద్ది రోజుల్లోనే మళ్లీ ఉద్యోగం పొందుకునే అవకాశాలు మనం నిత్యం చూస్తూనే ఉన్నాం. పంజాగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో మూకుమ్మడిగా ఎందుకు పోలీసులందరినీ బదిలీ చేశారు అని ఆలోచిస్తే అక్కడ ఉన్న పోలీసు స్టాఫ్ మొత్తం దాదాపు ఏళ్ల కొద్దీ అక్కడనే మఖం పెట్టి ఉన్నారు అనేది పచ్చి నిజం. అలా కొన్నినీళ్లు గా అక్కడనే డ్యూటీ చేస్తూ ఉండడం దీని ద్వారా కొందరిపై తీవ్రమైన ఆరోపణలు రావడం అర్హతను పట్టి ఉన్న పోలీసు విభాగాల్లో పని చేస్తున్న వారికి పని విధానం తప్పుదోవ పట్టడం రాజకీయ వ్యవహారాల్లో తలదూర్చడం ఇలా కారణాలు ఏమైనాప్పటికీ ఏకబిగిన పంజాగుట్టలో పనిచేస్తున్న 85 పోలీసులపై బదిలీ వేటు పడింది. ఇప్పటివరకు వారికి ఎక్కడ పోస్టు ఇవ్వలేదు. ఇలాంటి అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న పోలీసు వ్యవస్థపై 2006లో సుప్రీంకోర్టు 6 అంశాలతో ఒక నివేదికను అందించింది.

1) రాష్ట్రంలో పోలీసు సెక్యూరిటీ లెవెల్ దీనిలో ముఖ్యమంత్రి డిజిపి సీపీలతో కలిగిన ఒక కమిటీ ఆయా పరిధిలో పనిచేసే పోలీసు స్టేషన్లలో ఉన్న సిబ్బంది పనితీరును పసిగట్టేందుకు కొంతమందిని నియమించి రిపోర్టు ఉన్నతాధికారులకు అందివ్వాలి. అలా రిపోర్టులో అవినీతి నేరారూపణలు రుజువైన ఈమట ఆరు నెలల్లో వారిని బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేయాలి.

2) డిజిపి పర్యవేక్షణలో పోలీసు శాఖలో పనిచేస్తున్న అవినీతి రహిత పోలీసు ఉన్నతాధికారులను గుర్తించి వారి సీనియార్టీ ప్రకారం పబ్లిక్ కమిషన్ నుండి వారిని రెండు సంవత్సరాల వరకు ట్రాన్స్ఫర్ లేకుండా చూడాలి. ఇందులో రాజకీయ నాయకుల ప్రమేయం లేకుండా ఉండాలి.

3) కంప్లైంట్ అథారిటీ జిల్లా స్థాయిలో ఉండాలి పోలీసు వ్యవస్థ సరిగ్గా పని చేయాలంటే ప్రజలతో మమేకమవుతూ సేవా భావం నమ్మకం గౌరవాన్ని పెంపొందించుకోవాలి...అందుకోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పోలీస్ శాఖ లోకాయుక్త పేరుతో నడిపిస్తున్న ప్రస్తుతం అది కోరల్లేని లోకాయుక్త గా మారుతుంది. అదే కర్ణాటకలో లోకయుక్త చాలా మంచిగా యదార్థంగా పనిచేస్తుంది. పోలీసు శాఖలో చాలా ఏళ్లుగా ఒకే చోట పనిచేస్తున్న వారిపై నిఘాలు ఏర్పాటు నిఘ ఖచ్చితంగా పెట్టాల్సిన అవసరం ఉంది. ఇలాంటి అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్నవారు ఎంతటి వారైనా సరే అవినీతి రుజువైతే వారిపై ఎఫ్ఐఆర్ కట్టాలి. అలాగే పోలీస్ స్టేషన్లో ఎస్హెచ్ఓ ల్యాండ్ మాఫియాలో తలదుర్చే వారు ఎవరైనా తమ పరిధిలో ఉంటే కమిషన్ కు రిపోర్టు చేయాలి. కానీ చాలా విషయాల్లో ఎస్ హెచ్ ఓ పరిధిలో ఉన్న నిగ పెట్టే పోలీసు సిబ్బంది నిజాయితీగా పని చేయకపోవడం వలన సుపరిపాలన జరగడం లేదు. దీనివల్ల ఒక పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న పోలీసు అధికారులు ఆ నియోజకవర్గ ఎమ్మెల్యే అండదండలతో ఆ జిల్లా మంత్రితో తత్సబంధాలు కలిగి పొలిటికల్ మాఫియాలు రక్షణ వ్యవస్థ బలహీన పడిపోతుంది. ఒక పోలీసు అధికారి మంచిని కాపాడడంలో వెనకడుగు వేస్తున్నారు గట్టిగా వినపడుతున్నాయి. ఎందుకంటే లోకల్ గా ఉన్న ఎమ్మెల్యే మనిషి చెప్పు చేతుల్లో సదరు ఆ పోలీస్ స్టేషన్ ఎస్ఐ జీ హుజూర్ అని తమ పనిని తాము చేసుకోకుండా వాయిదా వేసుకుపోవడమే ఎందుకు నిదర్శనం. ఒక్కమాటలో చెప్పాలంటే రాజకీయ నాయకుల కాళ్లకు మడుగులొత్తుతున్నారు పోలీసు వ్యవస్థ అని నిక్కచ్చిగా చెప్పవచ్చు. అలా అలా అని పోలీసు వ్యవస్థలో నీతి నిజాయితీ గల పోలీసులు ఉన్నారు. వారికి ఈ మాటలు వర్తింపవు. అలా అంటే నిజాయితీ గల పోలీసులకు ఉన్నతాధికారులకు సరైన గుర్తింపు లేదనేది వాస్తవం.

పంజాగుట్ట పోలీస్ స్టేషన్లో పూర్తిగా అక్కడ పనిచేస్తున్న హోంగార్డు నుంచి ఎస్ఐ వరకు 86 మందిని సస్పెండ్ చేయడం గత ఆగస్టులో కూడా బదిలీల కోసం ఆదేశాలు చేయడం జరిగినప్పటికీ బదిలీ చేయడం ఆగిపోయింది. ఎలక్షన్ సమయంలో పోలీసులు అవినీతి రాజకీయ నాయకులతో మమేకమై ఎలక్షన్ కమిషన్ కి దొరికితే వారిని ఎలక్షన్ కమిషన్ సస్పెండ్ చేస్తుంది. అలా సస్పెండ్ అయిన వారు తిరిగి మళ్లీ ఎలక్షన్ డ్యూటీ లో పడకుండా ఉండాలి అని సుప్రీంకోర్టు తీర్పునిచ్చింది. అది ఎంతవరకు జరుగుతుందనేది ఒక్కసారి మనం ఆలోచించుకోవాలి. అందుకని కచ్చితంగా పోలీస్ ఎస్టాబ్లిష్ పోలీస్ రిఫార్మ్స్ అనేవి కచ్చితంగా జరగాలి. రాజకీయాలు పోలీసులు ఎవరి పని వారు చేసుకునే కానీ గత ఐదేళ్లలో రాజకీయ నాయకుల గుప్పెట్లలో పోలీసులు పనిచేశారు అని ఆరోపణలు గట్టిగా వినపడ్డాయి. తెలంగాణ రాష్ట్రంలో పోలీసు వ్యవస్థ పటిష్టంగా ఉంది. అందుకుగాను కమాండ్ కంట్రోల్, షీటీమ్స్ 24 గంటలు రక్షణ వ్యవస్థ, ఏసీబీ ఇలా చెప్పుకుంటూ పోతే పోలీసు వ్యవస్థ పటిష్టంగా ఉంది. పోలీసు వ్యవస్థలో స్థిరంగా పనిచేయాలి అంటే వివాదాలకు భూ సంబంధిత సివిల్ కు సంబంధించిన కేసులను దూరంగా పెట్టాలి. ఇందుకోసం డిజిపి కమిషనర్ హోమ్ మినిస్టర్ సీఎం ఇప్పటికే ఆదేశాలు ఇచ్చినప్పటికీ సివిల్ భూ వివిధ భూ వివాదాల్లో పోలీసులు 80% తల దూరుస్తున్నారనేది ప్రజాసర్వే ప్రకారం తెలుస్తోంది. ఎందుకంటే రాజకీయ నాయకుల ఒత్తిడి ఎమ్మెల్యేగా ఐదు సంవత్సరాల్లో తాను ఖర్చుపెట్టిన దానికంటే ఎక్కువగా సంపాదించుకోవడానికి ల్యాండ్ మాఫియాలు ఇసుక మాఫియాలు భూ దందాలు ఇలాంటి వాటిని ప్రేరేపిస్తూ వారికి రక్షణగా పోలీసులను తమ గుప్పిట్లో పెట్టుకుని లాభాలను అర్జిస్తూ దాంట్లో సగభాగం పోలీసుల ఉన్నతాధికారులకు అందించే ఒక దుర్భరమైన వ్యవస్థను తయారు చేసింది ప్రస్తుత రాజకీయం.. ఎందుకంటే ఆ నియోజకవర్గ పరిధిలో ఎమ్మెల్యేకు కావలసిన ఎస్ఐ సీఐలను ఏరి కోరి మరీ పెట్టుకుంటారు. అలా పెట్టుకోవడం వల్ల ఎమ్మెల్యే ఆడింది ఆట పాడింది పాట. అందుకనే ఈ మధ్యన ప్రజలు తమ సమస్యలు వస్తే పోలీస్ స్టేషన్ కు వెళ్లడం లేదు. సదరు ఎమ్మెల్యే ఇంటి గడప ముందర వందల జనాలు ప్రతిరోజు మనం చూస్తూనే ఉంటాం. ఇలా చేయడం వల్ల ప్రజల్లో పోలీసు వ్యవస్థ ఆరోపణలు ఎదుర్కొంటుంది. ఒకవేళ రాజకీయ నాయకులకు లొంగకుండా నిజాయితీ నిబద్ధత గల పోలీసు అధికారులు పనిచేసుకుంటూ పోతే రాజకీయ నాయకుడు జోక్యం చేసుకొని ఆరు నెలల్లోనే ఆ పోలీసు ఉన్నతాధికారిని ట్రాన్స్ఫర్ చేపించే పనిని పూనుకుంటాడు. ఇలా చేయడం ద్వారా పోలీసులు కాలానుగుణంగా రాజకీయ నాయకులతో మనకెందుకు అనుకుంటూ ప్రజా సమస్యలను పెడచెవిన పెట్టి సదరు ఆ ఎమ్మెల్యేకు వత్తాసు పలుకుతున్నారు. అందుకే ప్రజాస్వామ్యం అనుగడం కోసం ప్రతి పోలీసు స్టేషన్ పరిధిలో నిఘా టీం ఏర్పాటు చేయాలి వారి వారి విధి విధానాలపై ఎప్పటికప్పుడు డేగ కన్నుతో దృష్టి సారించాలి అలా అవినీతి ఆరోపణలు ఎదుర్కొన్న సదరు పోలీసు ఉన్నతాధికారి అవినీతి రుజువని తేలితే ఎఫ్ఐఆర్ వెంటనే కట్టాలి ఇలా చేస్తే ప్రజాస్వామ్యం మనుగడ పరిరవిల్లుతోంది.

తెలంగాణ రాష్ట్రంలో ఫ్రెండ్లీ పోలీస్ వ్యవస్థ చాలా పటిష్టంగా నడుస్తోంది. ఫ్రెండ్లీ పోలీస్ వ్యవస్థ వచ్చిన దగ్గరనుంచి వారికి ట్రైనింగ్ లో చాలా బాగా తమ మాట తీరు భాష పరిజ్ఞానం పెంచుకునేలా చక్కని ట్రైనింగ్ ఇస్తున్నారు తెలంగాణ ఫ్రెండ్లీ పోలీస్. గత 15 సంవత్సరాల పరిపాలనలో పోలీసుల మాట చాలా దురుసుగా ఉండేది కానీ తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత గడచిన పదేళ్లలో ఫ్రెండ్లీ పోలీస్ వ్యవస్థ పటిష్టం కావడం వల్ల పోలీసు ఉన్నతాధికారులు ఎస్ఐ సీఐ హోంగార్డుల దగ్గర నుంచి వారి భాష పూర్తిగా మారిపోయింది మే ఐ హెల్ప్ యు అనే పదం వచ్చింది. అవినీతికి చోటు లేకుండా నిజాయితీ నిబద్ధతతో చట్టానికి లోబడి పని చేయాల్సిన పోలీసులు చట్టాన్ని ఉల్లంఘిస్తూ చరిత్రలో దళితులపై అమాయకమైన అమ్మాయిలపై అత్యాచారాలకు పాల్పడ్డ దాఖలాలు లేకపోలేదు... అలాంటి దుర్మార్గమైన పనికి దూరంగా పోలీసు వ్యవస్థ ఉండాలి. ఎందుకంటే ఈక్వాలిటీ బిఫోర్ లా చట్టం దృష్టిలో అందరూ సమానమే కాబట్టి ప్రతి వారిని గౌరవిస్తూ మంచి భాష పరిజ్ఞానంతో పోలీసులు పోలీసులు ఉన్నతాధికారులు ప్రజల పట్ల మంచి భాషతో ప్రవర్తించాలి. ఎందుకంటే తెలంగాణ రాష్ట్రం వచ్చిన పదేళ్లల్లో పోలీసు వ్యవస్థకు మంచి లేటెస్ట్ టెక్నాలజీ ఉంది నేరాలు తగ్గిపోయాయి. ఇప్పటికే పోలీసు వ్యవస్థలో చాలా మార్పు వచ్చినప్పటికీ ఇంకా మార్పు రావాల్సిన అవసరం ఉందని పంజాగుట్ట పోలీస్ స్టేషన్ లో జరిగిన బదిలీల పర్వాన్ని చూస్తే మనకు అర్థమవుతుంది.

అవినీతి ఆరోపణలు వచ్చిన పోలీసు ఉన్నతాధికారులను ట్రాన్స్ఫర్ పనిష్మెంట్ చేయడం వల్ల వారిలో ఎలాంటి మార్పు రాదు కాబట్టి వారిని పూర్తిగా విధుల్లో నుంచి నిషేధించాలని పలు పలు సంఘాలు ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. అందుకనే పోలీసు వ్యవస్థలో పని చేస్తున్న ప్రతి ఒక్క ఉన్నతాధికారులకు కానిస్టేబుల్ హోంగార్డ్ ఎస్ఐ సిఐ ఇలా ప్రతి ఒక్కరికి మంచి ట్రైనింగ్ ను ఇస్తూ వారికి శిక్షణను కల్పిస్తూ విధుల్లోకి పంపాలి.

మొత్తానికి పోలీసు వ్యవస్థ పూర్తిగా ప్రక్షాళన జరుగుతుందా అంటే రాజకీయాలు పోలీసు వ్యవస్థకు ఎంత దూరంగా ఉంటే పోలీసు వ్యవస్థ అంత మెరుగ్గా పనిచేస్తుంది అనేది జగమెరిగిన సత్యం. పోలీసులు రాజకీయాలకు దూరంగా ఉండి చట్టానికి అందరూ సమానమే అన్న సూక్తితో చట్టానికి లోబడి పని చేసుకోవాలి.. దూరదృష్టితో ఆలోచించాలి కానీ ధనాపేక్షతో అధికార వ్యామోహంతో ఉన్నత అధికారులుగా మారడానికి రాజకీయ నాయకుల కాళ్లకు మడుగులొత్తకూడదు... రాబోయే కాలంలో పోలీసు వ్యవస్థ ఇప్పటికే తెలంగాణ రాష్ట్రంలో పటిష్టంగా ఉన్న తరుణంలో ఇలాంటి అవినీతి ఆరోపణలు భూ వివాదాల్లో పోలీసులు తలదురుచకుండా మరింత మెరుగ్గా ప్రజారక్షణ బాధ్యతను తీసుకుంటారని కోరుకుందాం...



...కడారి శ్రీనివాస్
కాలమిస్ట్, కవి, సీనియర్ రాజకీయ విశ్లేషకులు
9848 962 799

---

## మేడారం వచ్చే భక్తులకు..

◆ పర్యావరణ రుసుము మినహాయింపు
◆ మంత్రి కొండా సురేఖ వెల్లడి

జయభేరి, హైదరాబాద్ ఫిబ్రవరి 1

త్వరలో జరగనున్న మేడారం సమ్మక్క, సారలమ్మ జాతరలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటోంది. దీనిలో భాగంగా జాతర ముగిసే వరకు అక్కడ అటవీశాఖ వసూలు చేస్తున్న పర్యావరణ రుసుమును నిలిపివేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. అటవీ పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ సూచన మేరకు ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ నిర్ణయం తక్షణం అమల్లోకి వస్తుందని మంత్రి తెలిపారు. ఫిబ్రవరి 2 నుంచి 29 దాకా పర్యావరణ రుసుము (ఎన్విరాన్ మెంట్ ఇంపాక్ట్ ఫీజు) వసూలు నిలిపివేస్తున్నట్లు అటవీ శాఖ తెలిపింది. చీఫ్ వైల్డ్ లైఫ్ వార్డెన్ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో జాతరకు వచ్చే వాహనాలు, రద్దీ నియంత్రణ కూడా కొంత మేరకు సులువు అయ్యే అవకాశం ఉంది. ఇందుకోసం ములుగు జిల్లా అటవీ అధికారి తక్షణ చర్యలు తీసుకోవాలని ఉత్తర్వుల్లో తెలిపారు. ఏటూరు నాగారం అభయారణ్యం పరిధిలో పస్రా, తాడ్వాయి, ఏటూరు నాగారంల నుంచి వచ్చే వాహనాల నుంచి నామమాత్రపు పర్యావరణ రుసుమును ఇప్పటిదాకా అటవీ శాఖ వసూలు చేస్తోంది. ఇలా వచ్చే ఆదాయంలో అటవీ ప్రాంతాల రక్షణకు, ప్లాస్టిక్ ను తొలగించేందుకు, వన్యప్రాణుల రక్షణకు అటవీ శాఖ వినియోగిస్తోంది. అయితే వివిధ వర్గాల నుంచి విజ్ఞప్తి మేరకు జాతర ముగిసే దాకా ఈ ఫీజు వసూలు నిలిపివేస్తున్నారు. జాతరకు వచ్చే భక్తులు అటవీ ప్రాంతాన్ని వీలైనంత పరిశుభ్రంగా ఉంచాలని, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని అటవీశాఖ కోరింది.

## మూడు స్థానాలపై కాంగ్రెస్ గురి

ఉన్నారట. రాజ్యసభ ఎన్నికల కోసం ఒక ప్రాసెస్ ఉంటుంది. నిబంధనల ప్రకారం ఖాళీ అవుతున్న మూడు సీట్లకు అదనంగా ఒకటి కలుపుకోవాల్సి ఉంటుంది. అంటే మొత్తం నాలుగు సీట్లుగా లెక్కవేసుకుని అసెంబ్లీ సీట్లను డివైడ్ చేస్తారు.

అంటే మొత్తం 119 అసెంబ్లీ సీట్లను డివైడెడ్ బై ఫోర్ (4) మాదిరిగా లెక్కబెట్టాల్సి ఉంటుంది. అంటే ఒక్కొక్క రాజ్యసభ సీటు గెలవడానికి దాదాపు 30 మంది ఎమ్మెల్యేలు అవసరమవుతారు. ఇప్పుడు అసెంబ్లీలో ఉన్న బలాల మేరకు కాంగ్రెస్ సులువుగా రెండు, బీఆర్ఎస్ ఒక స్థానాన్ని గెలుచుకునే అవకాశముంది. అసెంబ్లీలో ఉన్న బలాల ప్రకారం కాంగ్రెస్ సులువుగా రెండు రాజ్యసభ సీట్లు గెలుచుకునే అవకాశముండగా, మిత్రపక్షంతో కలుపుకొని మరో 5 ఓట్లు కాంగ్రెస్ పార్టీకి అదనంగా ఉంటాయి. మొన్నటి ఎమ్మెల్సీ ఎన్నికల తరహాలో బీజేపీ రాజ్యసభ ఎన్నికలకు దూరంగా ఉంటే మొత్తం సంఖ్యాబలం 119 స్థానాల నుండి 111 స్థానాలకు పడిపోతుంది. ఇక ఏంఐఏం కూడా దూరంగా ఉంటే ఆ సంఖ్యా బలం 104కు పడిపోతుంది. అప్పుడు 104 స్థానాలను నాలుగు భాగాలుగా విభజించాల్సి ఉంటుంది. అప్పుడు ఒక్కో రాజ్యసభ సీటు బలం 26కు పడిపోతుంది. ఇక రాజ్యసభ ఎన్నికల్లో విప్ జారీ చేసే అవకాశం ఉండదు. ఎమ్మెల్యేలు తమకు నచ్చిన వ్యక్తికి ఓటు వేయవచ్చు. ఇదే అదునుగా తీసుకొని ప్రతిపక్ష బీఆర్ఎస్ నుంచి కొంత మంది ఎమ్మెల్యేలను తమ వైపు తిప్పుకొవాలని భావిస్తోంది.

# వచ్చే ఐదేళ్లు అభివృద్ధికి స్వర్ణయుగం

**జయభేరి, న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1**

నిర్మలమ్మ బడ్జెట్ లో ఆదాయపన్ను వర్గాలకు ఊరట లభించలేదు.. పన్ను స్లాబుల్లో ఎలాంటి మార్పులేదని బడ్జెట్ లో ప్రకటించారు. రూ.7లక్షల వరకు వార్షిక ఆదాయంపై ఎలాంటి పన్నులేదని నిర్మలా సీతారామన్ తెలిపారు. టూరిస్ట్ హబ్గా లక్షద్వీప్. యువతకు ముద్ర యోజన ద్వారా రూ.25 లక్షల కోట్ల రుణాలిచ్చాం..30 కోట్ల మంది మహిళలకు ముద్ర రుణాలు అందించాం. లక్ష కోట్లతో ప్రైవేట్ సెక్టార్కి కార్పస్ ఫండ్, 517 ప్రాంతాలకు కొత్త విమాన సర్వీసులు, 3 మేజర్ రైల్వే కారిడార్లు నిర్మాణం చేస్తున్నామని మంత్రి వెల్లడించారు...



సరికొత్త రోడ్ మ్యాప్తో వికసిత్ భారత్.. పెట్టుబడులు పెరిగాయి, విదేశీ పెట్టుబడులకు ఇది స్వర్ణయుగమన్నారు. ఎఫ్డిఐ కొత్త నిర్వచనం నిర్మలా సీతారామన్ చెప్పారు. ఎఫ్డిఐ అంటే ఫస్ట్ డెవలప్ ఇండియా. పర్యాటక ప్రాంతాల అభివృద్ధిలో రాష్ట్రాలకు తోడ్పాడు అందిస్తాం. 7 లక్షల వరకు ఎలాంటి పన్నులేదని అన్నారు. కొత్త ట్యాక్స్ విధానం కింద ఏడాదికి రూ. 7 లక్షల ఆదాయం వరకు ఎలాంటి పన్నులేదు. సంస్కరణలు అమలు చేయడానికి రాష్ట్రాలకు 50 ఏళ్లపాటు రూ.75 వేల కోట్ల వడ్డీలేని రుణాలు. ప్రత్యక్ష పన్నుల వసూళ్లు మూడురెట్లు పెరిగాయి. ప్రత్యక్ష, పరోక్ష పన్నులు, దిగుమతి సుంకాల్లో ఎలాంటి మార్పులేదు. ఆదాయపు పన్ను రిటర్న్లు సమర్పించిన వారికి రీ ఫండ్స్ను వేగవంతం చేస్తున్నాం. జీఎస్టీ విధానం ప్రయోజనకరంగా ఉందని 94 శాతం పారిశ్రామిక ప్రముఖులు చెప్పారు. ట్యాక్స్ పేయర్ల సొమ్ము దేశాభివృద్ధికి వినియోగిస్తున్నాం. మూడు రైల్వే కారిడార్లను అభివృద్ధి చేస్తాం. ఉడాన్ పథకంలో 517 రూట్లలో కోటి ప్రయాణికులను గమ్యస్థానాలకు చేరుస్తున్నామని అన్నారు. మూడు రైల్వే కారిడార్లను అభివృద్ధి చేస్తాం. 40వేల నార్మల్ బోగీలను వందేభారత్ ప్రమాణాలకు పెంచుతామని అన్నారు. ఇంధనం, సిమెంట్, ఖనిజాల కారిడార్ను, పోర్టు కనెక్టివిటీ కారిడార్ను అభివృద్ధి చేస్తాం. మౌలిక వసతుల రంగం 11.1 శాతం వృద్ధితో రూ.11 లక్షల 11వేల 111 కోట్ల కేటాయించాం. రూ. లక్ష కోట్ల నిధిని ఏర్పాటు చేస్తాం. పరిశోధన, సృజనాత్మకకు రూ. లక్ష కోట్ల నిధిని ఏర్పాటు చేస్తాం. మధ్యతరగతి ప్రజల ఇంటి నిర్మాణాలకు, కొనుగోలు మద్దతు ఇస్తాం. స్వయం సహాయక బృందాల కోటి మంది మహిళలు లక్షాధికారులు అయ్యారు. లక్ పతీ దీదీ టార్గెట్ను రెండు కోట్ల నుంచి మూడు కోట్లకు పెంచుతున్నాం. ఐదు సమీకృత ఆక్వా పార్కులను ఏర్పాటు చేస్తాం. రాష్ట్రాలతో కలసి పనిచేస్తున్నాం. జిల్లాలు, బ్లాక్ల అభివృద్ధి కోసం రాష్ట్రాలతో కలిసి పని చేస్తున్నాం. సమ్మిళిత, సుస్థిరాభివృద్ధి కోసం వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నాం. మనం ప్రారంభించిన యూరప్ కారిడార్ ప్రపంచ వాణిజ్యానికి కీలకం కాబోతున్నాయి. వచ్చే ఐదేళ్లలో పీఎం ఆవాస్ యోజన కింద రెండు కోట్ల ఇళ్లనిర్మాణం. అంగన్వాడీ కార్మికులు, హెల్పర్లకు ఆయుష్మాన్ భారత్ కవరేజ్ ఇస్తున్నాం. 918 ఏళ్ల బాలికలు సర్వైకల్ కేన్సర్ పడకుండా చర్యలు తీసుకుంటాం. మరిన్ని మెడికల్ కాలేజీల కోసం కమిటీ ఏర్పాటు చేస్తున్నాం. రూఫ్ టాప్ సోలార్ పాలసీ విధానం కింద కోటి ఇళ్లకు 300 యూనిట్ల ఉచిత విద్యుత్. మధ్యతరగతి కోసం ఇళ్ల నిర్మాణానికి ప్రాధాన్యం ఇస్తాం. వచ్చే ఐదేళ్లలో పీఎం ఆవాస్ యోజన కింద రెండు కోట్ల ఇళ్లనిర్మాణం.

**రైతుల సమగ్రాభివృద్ధి కోసం చర్యలు**

డెయిరీ రైతుల సమగ్రాభివృద్ధి కోసం చర్యలు చేపడుతున్నాం. ఆయిల్ సీడ్స్ రంగంలో ఆత్మనిర్భరత సాధిస్తాం. నానో యూరియా తర్వాత పంటలకు నానో డీఏపి కింద ఎరువులు అందిస్తాం. వచ్చే ఐదేళ్లు అభివృద్ధికి స్వర్ణయుగం కాబోతున్నాయని అన్నారు.

ప్రపంచదేశాలు ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొంటున్నా, భారత్ మాత్రం వీటికి అతీతంగా అభివృద్ధి సాధిస్తోంది. కరోనా తర్వాత యుద్ధాలు, సంక్షోభాలతో సప్లయ్చైన్ మేనేజ్మెంట్ దెబ్బతిన్నది. మౌలిక వసతులను రికార్డు స్థాయిలో చేపడుతున్నాం. దేశంలోని అన్నిప్రాంతాల్లో ఆర్థికవృద్ధిలో కనిపిస్తోంది. ప్రజల ఆదాయం 50 శాతం పెరిగింది. అన్నిరంగాల్లో ఆర్థికవృద్ధిని సాధిస్తున్నాం. ట్రిపుల్ తలాక్ చట్టవిరుద్ధంగా ప్రకటించాం. మహిళలకు మూడింట ఒకవంతు రిజర్వేషన్లు కల్పించాం. మహిళలకు 30 కోట్ల ముద్రా రుణాలను ఇచ్చాం. దేశంలో ఇప్పుడు 80 మంది చెస్ గ్రాండ్ మాస్టర్లు ఉన్నారు. క్రీడల్లో సాధించిన పతకాలు యువత ఆత్మస్థైర్యాన్ని చాటుతున్నాయి. స్టార్టప్ ఇండియా, స్టార్టప్ క్రెడిట్ గ్యారంటీ వల్ల యువత ఉద్యోగాలు కల్పిస్తోంది. మూడువేల ఐటిఐలను, 390 వర్సిటీలను ఏర్పాటు చేశాం. జాతీయ విద్యావిధానం ద్వారా యువతకు సాధికారత కల్పిస్తున్నాం. అన్నదాతల సంక్షేమం కోసం 11.8 కోట్లమందికి ఆర్థిక సాయం అందిస్తున్నాం. 4 కోట్ల మంది రైతులకు బీమా సౌకర్యం కల్పిస్తున్నాం. 80 కోట్ల మందికి ఫ్రీ రేషన్తో ఆహార సమస్య తీరిందని అన్నారు. గరీబ్, మహిళ, యువ, అన్నదాతల ఆశలు, ఆకాంక్షలు, సంక్షేమానికి ప్రాధాన్యం ఇచ్చామని అన్నారు. సబ్కా వికాస్, సబ్కా విశ్వాస్ అనే నినాదంతో పనిచేస్తున్నాం. కరోనా సంక్షోభం నుంచి ఈ దేశం అధిగమించింది. మా సమ్మిళిత వృద్ధి ఆలోచనావిధానం గ్రామస్థాయికి చేరి సక్సెస్ అయింది. 80 కోట్ల మందికి ఫ్రీ రేషన్తో ఆహార సమస్య తీరింది. గ్రామీణ ప్రజల ఆర్థిక వికాసం సాధ్యం అవుతోందని ఆమె అన్నారు.




## గ్రామాల్లో మొదలైన ప్రత్యేక అధికారుల పాలన

- శామీర్ పేట్ మండలంలోని గ్రామాలకు ప్రత్యేక అధికారుల నియామకం

**జయభేరి, జయభేరి, ఫిబ్రవరి 1:**

తెలంగాణ రాష్ట్రంలో సర్పంచ్ ల పదవికాలం ముగియడంతో ఇకనుండి గ్రామాలలో అధికారుల పాలన జరగనుంది. శామీర్ పేట్ మండలంలోని ఆయా గ్రామాలలో పలు శాఖల అధికారులు పాలన కొనసాగించనున్నారు. ఆయా గ్రామాలకు ఆయా శాఖల అధికారులు నియమితులయ్యారు. శామీర్ పేట్ మండలంలోని అలియాబాద్ గ్రామానికి సత్యనారాయణ (శామీర్ పేట్ తహశీల్దార్), బాబాగూడ గ్రామానికి కె.వెంకటేశం (డిస్ట్రిక్ ఆడిట్ ఆఫీసర్), బొమ్మరాసిపేట్ గ్రామానికి వాణి గర్దాస్ (శామీర్ పేట్ మండల పరిషత్ డెవలప్ మెంట్ ఆఫీసర్), లాల్ గడి మలక్ పేట్ గ్రామానికి వై.శ్రీనివాస మూర్తి (ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆర్ అండ్ బి), మజీద్ పూర్ గ్రామానికి బి.పూర్ణిమ (డిస్ట్రిక్ ఫిషరిష్ ఆఫీసర్), మురహరిపల్లి గ్రామానికి బి.ప్రసన్న లక్ష్మీ (శామీర్ పేట్ డిప్యూటి తహశీల్దార్), పొన్నాల్ గ్రామానికి రమేష్ (శామీర్ పేట్ అగ్రికల్చర్ ఆఫీసర్), శామీర్ పేట్ గ్రామానికి సిహెచ్.తనూజ (డిస్ట్రిక్ సివిల్ సప్లై ఆఫీసర్), తుర్కపల్లి గ్రామానికి పి.శైదులు (ఎస్ డి సి , ఎల్ఏ), యాడారం గ్రామానికి పి.మంగతాయారు (శామీర్ పేట్ మండల పంచాయత్ ఆఫీసర్) లు నియమితులయ్యారు.




## ఇల్లందులో రాష్ట్రస్థాయి క్రికెట్ టోర్నమెంట్

**జయభేరి, ఇల్లందు :**

ఇల్లందు ప్రీమియర్ లీగ్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి క్రికెట్ టోర్నమెంట్స్ సిఈఆర్ క్లబ్ గ్రౌండ్ నందు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొడ్డ డానియల్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మడుగు సాంబమూర్తి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహకులు హైజాక్, జాన్సాంగ్, ప్రసాద్, రాజు మరియు మహిళా నాయకురాలు స్వరూప, నిర్మల నాయకులు చిల్లా శ్రీనివాసరావు, ఈసం నరసింహారావు పెద్దినేని హరినాథ్ బాబు, బక్కతట్ల వెంకన్న, రాఘవరపు రాకేష్, సోనీ, సతీష్, బన్నీ, బాల ప్రసాద్ సీనియర్ క్రీడాకారులు అమూల్, మధు, మరియు క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్య నాయకుల సమావేశానికి ముఖ్య అతిథులు

**జయభేరి, ఉప్పల్ :**

ఉప్పల్ నియోజకవర్గం ముఖ్య నాయకుల సన్నాహక సమావేశం. ఉప్పల్ నియోజకవర్గం మల్లాపూర్ డివిజన్లో విఎన్ఆర్ ఫంక్షన్ హాల్లో ఫిబ్రవరి 4వ తేదీన జరగబోయే సమావేశం గురించి చర్చించునకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం హబ్సి గూడ లో ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల సమావేశానికి ముఖ్య అతిథులుగా ఉప్పల్ శాసనసభ్యుడు బండారి లక్ష్మారెడ్డి, తెలంగాణ రాష్ట్ర బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి, ఎంబీసీ మాజీ చైర్మన్ తాడూరి శ్రీనివాసరావు, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్, ముఖ్య నాయకులు, ఉద్యమకారులు హాజరైనారు. ఈ సమావేశంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి



లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. ఫిబ్రవరి 4వ తేదీన జరగబోయే సమావేశానికి అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరుతున్నాము. అలాగే అతి త్వరలో జరగబోయే పార్లమెంటరీ ఎలక్షన్లో మన బిఆర్ఎస్ అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, ముఖ్య నాయకులు, ఉద్యమకారులు, సీనియర్ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.






## గ్రామాలకు ప్రత్యేక అధికారుల నియామకం

**జయభేరి, జయభేరి, ఫిబ్రవరి 1 :**

తెలంగాణ రాష్ట్రంలో సర్పంచ్ ల పదవికాలం ముగియడంతో ఇకనుండి గ్రామాలలో అధికారుల పాలన జరగనుంది. మూడుచింతలపల్లి మండలంలోని ఆయా గ్రామాలలో పలు శాఖల అధికారులు పాలన కొనసాగించనున్నారు. ఆయా గ్రామాలకు ఆయా శాఖల అధికారులు నియమితులయ్యారు. మూడుచింతలపల్లి మండలంలోని ఆద్రాస్ పల్లి, అనంతారం గ్రామాలకు వి.సునీత (మూడుచింతలపల్లి మండల పంచాయత్ ఆఫీసర్), జగ్గంగూడ, కొల్తూర్ గ్రామాలకు వాణిరెడ్డి (మూడుచింతలపల్లి మండల తహశీల్దార్), కేశ్వాపూర్, కేశవరం గ్రామాలకు కె.ఎల్. నట్సలదేవి (మూడుచింతలపల్లి మండల పరిషత్ డెవలప్ మెంట్ ఆఫీసర్), లక్ష్మాపూర్ గ్రామానికి డి.బాలాజి (ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎస్ సి కార్పోరేషన్), లింగాపూర్ తండా గ్రామానికి జి.వినోద్ కుమార్ (డిస్ట్రిక్ ఎస్ సి డెవలప్ మెంట్ ఆఫీసర్), మూడుచింతలపల్లి గ్రామానికి నాగజ్యోతి (మూడుచింతలపల్లి డిప్యూటీ తహశీల్దార్), నాగిశెట్టిపల్లి గ్రామానికి బి.కేశురాం (డిస్ట్రిక్ బీసీ వెల్ఫేర్ ఆఫీసర్), నారాయణపూర్ గ్రామానికి జి.రాజేందర్ (డిస్ట్రిక్ మేనేజర్ సివిల్ సప్లై), పోతారం గ్రామానికి మాధవి (కీసర అగ్రికల్చర్ ఆఫీసర్), ఉద్దమర్రి గ్రామానికి క్రిష్ణవేణి (మూడుచింతలపల్లి అగ్రికల్చర్ ఆఫీసర్) అధికారులు నియమితులయ్యారు.

## ఉప్పర్ పల్లి పెద్దమ్మ తల్లి ఆలయంలో చోరీ



**జయభేరి, ఫిబ్రవరి 1:**

పెద్దమ్మ తల్లి ఆలయంలో గుర్తు తెలియని నలుగురు దుండగులు చొరబడి హుండిని ఎత్తుకెళ్లిన ఘటన శామీర్ పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.... బుధవారం రాత్రి గుర్తు తెలియని నలుగురు దుండగులు ఉప్పర్ పల్లి గ్రామంలోని పెద్దమ్మ తల్లి ఆలయంలో చొరబడి హుండీని ఎత్తుకెళ్లారు. గురువారం ఉదయం ఆలయ నిర్వహకులు వచ్చి చూడగా ఆలయంలో హుండీ కనిపించకపోవడంతో విషయాన్ని గమనించి పోలీసులకు ఫిర్యాదు చేశారు.




## నా కూతురును మోసం చేసాడు

**జయభేరి, కామారెడ్డి, ఫిబ్రవరి 1 :**

యర్వ రాజయ్య కూతురు బచ్చన్ ఆమనీ ని భాను ప్రసాద్ అనే వ్యక్తి కులాంతర వివాహం చేసుకున్నడు. భాను ప్రసాద్ అనే వ్యక్తి గవర్నమెంట్ టీచర్ సర్దార్ రాథోడ్ కూతురి తో అక్రమ సంబంధం పెట్టుకొని.. భాను ప్రసాద్ భార్య ఆమనీ ని మానసికంగా కట్టెలతో కొడుతూ చిత్ర హింసలకు గురి చేసిన భాను ప్రసాద్ పై పోలీస్ లు చర్యలు తీసుకుకోవడం లేదు. కామారెడ్డి జిల్లా దేవునిపల్లి 35 వార్డుకు చెందిన యార్వ రాజయ్య మాట్లాడుతు నాలుగు సంవత్సరాల క్రితం నా కూతురు బచ్చన్ ఆమని కులాంతర వివాహం భాను ప్రసాద్ నీ వివాహం చేసుకోవడం జరిగింది. మూడు సంవత్సరాల క్రితం సర్దార్ రాథోడ్ గవర్నమెంట్ టీచర్ కల్కి నగర్ మూడో వీధిలో ఉండడం జరిగింది. వాళ్ళ ఇంట్లో కిరాయికి బచ్చన్, ఆమని, భాను ప్రసాద్, సర్దార్ రాథోడ్ టీచర్ వాళ్ళింట్లో కిరాయి ఉండి.. వాళ్ళ అమ్మాయి తో అక్రమ సంబంధం పెట్టుకొని నా కూతురు అయిన ఆమని నీ కట్టెలతో కొట్టడం జరిగింది. సందర్భంలో నా కూతురు బాను ప్రసాద్ పైన ఎఫ్ఐఆర్ నమోదు చేయడం జరిగింది. అయితే దేవిపల్లి ఎస్సై కాల్ చేసి నీ కూతుర్ని మీ ఇంటికి తీసుకెళ్లాలని చెప్పడం జరిగింది. ఆమని తండ్రి అయిన రాజయ్య రావడం జరిగింది. భాను ప్రసాద్ అనే వ్యక్తి 50 రూపాయల స్టాంప్ పేపర్ పైన 150 గజాల స్థలాన్ని ప్లాట్ రిజిస్ట్రేషన్ ఆమని పేరుపైన రిజిస్ట్రేషన్ చేయిస్తానని మోసం చేయడం జరిగింది. ఈ ప్లాటు దేవునిపల్లి మెడికల్ కాలేజ్ నందు కలదు. భాను ప్రసాద్ వాళ్ళ భార్య ఆమనీ ని వేదించిన వాళ్ళ అత్తమ్మ బాలరాజవ్వ, భాను ప్రసాద్ మేన మామ లైన రాజు, రవి, రాజేందర్.

# ప్రజలకు సేవ లోనే ఆనందం ఉంది






- కేశవరం సర్పంచ్ జ్యోతి బలరాం గౌడ్
- పదవి దూరమైన.... ప్రజలకు ఎప్పుడు చేరువులోనే ఉంటా.... ఉడతల జ్యోతి బలరాం గౌడ్

**జయభేరి, ఫిబ్రవరి 1 :**

ప్రజలకు సేవ చేయడంలోనే ఆనందం ఉందని కేశవరం సర్పంచ్ ఉడతల జ్యోతిబలరాం గౌడ్ అన్నారు. సర్పంచ్ ల పదవీకాలం ముగియడంతో మేడ్చల్ జిల్లా మూడు చింతలపల్లి మండలం కేశవరం గ్రామపంచాయతి సర్పంచ్ జ్యోతిబలరాం గౌడ్ ను గ్రామస్థులు సన్మానించారు. అనంతరం గ్రామస్తులు మాట్లాడుతూ గత ఐదేళ్లుగా గ్రామానికి ఉత్తమ సేవలందించి గ్రామ సమస్యలు పరిష్కారం అయ్యే విదంగా సర్పంచ్ ఉడతల జ్యోతిబలరాం గౌడ్ కృషి చేశారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి వచ్చే నిధులతో కాకుండా సిఎం కేసిఆర్ ప్రత్యేక దృష్టి సారించి మంజూరు చేసిన ఎస్ డిఎఫ్ నిధులతో గ్రామంలో అన్ని వసతులు ఏర్పాటు చేశారని అన్నారు. ప్రత్యేకాధికారుల పాలనకు పాలక వర్గం సహయ సహయ సహకరాలు అందించాలని పలువురు సూచించారు. పంచాయతి సిబ్బందిని అభినందిస్తు సర్పంచ్ జ్యోతిబలరాం గౌడ్ కార్మికులందరికి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, కార్యదర్శి గౌతమి, వార్డ్ సభ్యులు, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

## పంచాయతీ సభ్యులను సన్మానించిన నాగిశెట్టి పల్లి గ్రామస్థులు



**జయభేరి, ఫిబ్రవరి 1 :**

సర్పంచ్ గా ఐదేళ్లుగా పదవీకాలంలో ఉండి గ్రామాభివృద్ధికి కృషి చేశామని నాగిశెట్టిపల్లి గ్రామ సర్పంచ్ కృపాకర్ రెడ్డి అన్నారు. మేడ్చల్ జిల్లా మూడుచింతలపల్లి మండలం నాగిశెట్టిపల్లి గ్రామపంచాయతి సభ్యుల పదవీకాలం పూర్తయిన సందర్భంగా గ్రామస్థులు పాలక వర్గానికి సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామానికి అవసరమైన అన్ని వసతులను కల్పించామని అన్నారు. సమస్యలు లేని గ్రామంగా తీర్చిదిద్దామని గుర్తు చేశారు. రాబోయే రోజుల్లో ప్రత్యేకాధికారుల పాలనకు సహకరిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ వైస్ చైర్మన్ మధుకర్ రెడ్డి, ఉపసర్పంచ్ శంకర్ నాయక్, వార్డు సభ్యులు, కోఆప్షన్ సభ్యులు, కార్యదర్శి సుచిత, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

## బస్సు ఢీకొని వృద్ధుడికి తీవ్ర గాయాలు

**జయభేరి, హైదరాబాద్ :**

ఐఎస్ సదన్ చౌరస్తా లో మిధాని డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు ఢీకొని వృద్ధుడికి తీవ్ర గాయాలపాలైన ఘటన చోటుచేసుకుంది. మిధాని డిపోకు చెందిన బస్సు సంతోష్ నగర్ కు వెళ్తున్న క్రమంలో ప్రమాదం చోటుచేసుకుంది. బస్సు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వ్యక్తిని వైద్య చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ప్రమాదానికి గల పూర్తి కారణాలు తెలియాల్సి ఉంది.

jayabheridaily.com
ప్రభాత జయభేరి



## ఘనంగా వీడ్కోలు సన్మాన కార్యక్రమం

జయభేరి, ఇల్లందు రూరల్ :

సర్పంచుల పదవీకాలం ముగియడంతో మసివాగు గ్రామ పంచాయతీలో ఘనంగా వీడ్కోలు, సన్మాన కార్యక్రమం కార్యదర్శి రాధిక అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భూక్య నందు నాయక్, ఉపసర్పంచ్ బానోతు రాంబాబు, వార్డు సభ్యులు బుర్ర నిర్మల, భానోత్ బెచ్చు, అజ్మీర రాంబాబు, బోడ సక్కుబాయి, భగవత్ బుజ్జ తదితరులు పాల్గొన్నారు.

## మేడారం జాతరకు తరలి వెళ్తున్న భక్తులు



జయభేరి, ఇల్లందు :

ప్రతి ఏటా రెండు సంవత్సరాలకు ఒకసారి వచ్చేటువంటి మేడారం సమ్మక్క సారలమ్మ జాతరకు ప్రజలు తండోపతండాలుగా బయలుదేరి వెళ్తున్నారు. కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మేడారం జాతర లో సౌకర్యాలు బాగున్నాయని భక్తులు తెలిపారు. మొక్కిన మొక్కలు తీర్చుకొని కోరిన కోర్కెలను తీర్చే దేవత సమ్మక్క సారక్క అని భక్తుల యొక్క నమ్మకం. చాలావరకు భక్తులు జాతరకు ముందుగానే వెళ్లి వారి మొక్కలు తీర్చుకుంటున్నారు.

## వీడ్కోలు సన్మాన సభ



జయభేరి, టేకులపల్లి :

టేకులపల్లి మండల గ్రామ పంచాయతీ పాలక వర్గం ఐదు సంవత్సరాల పూర్తి అయిన సందర్భంగా టేకులపల్లి గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో గురువారం వీడ్కోలు సన్మానం సభ నిర్వహించి సన్మానించాడం జరిగింది. సర్పంచ్ బోడ సరిత ఆధ్వర్యంలో వీడ్కోలు సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ జాలాది అప్పారావు,ఉప సర్పంచ్ సురేష్, వార్డ్ మెంబర్ సభ్యులు నోముల భాను చందర్,జి. బాబు, తోటకూరి చిట్టెమ్మ, ఎం.లాలయ్య, జి. సుచిత్ర, తాటి. రవి, విజయ, కమల, కవిత, కార్యదర్శి కిరణ్, మూడ్ బిచ్చు, సత్యనారాయణ, హాజి తదితరులు పాల్గొన్నారు.

## పలు ఉపాధ్యాయ సమస్యలపై ఎంఈఓ తో చర్చ


- టిఎస్యుటిఎఫ్ టేకులపల్లి మండల కమిటీ



జయభేరి, టేకులపల్లి :

మండల విద్యాశాఖ అధికారిని మర్యాద పూర్వకంగా కలిసి ఉపాధ్యాయుల సమస్యలను వారికి వివరించారు. ఉపాధ్యాయులకు సిడబ్ల్యూఎస్ఎన్ ట్రైనింగ్ చేసినందుకు గాను ఐదు సీసీఎల్ మంజూరు చేయాలని, మండలంలో ఉన్న అన్ని పాఠశాలలకు ల్యాండ్ రికార్డ్స్ భూ వివరాలు రికార్డు అందించాలని కోరారు. అదేవిధంగా ఐచ్చిక సెలవు(ఆప్షనల్ హాలిడే)పై మండల మొత్తం యూనిట్ గా చేసి ప్రొసీడింగ్స్ ఇవ్వాలని, డిప్యూటేషన్ గురించి కాంప్లెక్స్ హెచ్ఎంలు ఉపాధ్యాయులు ఇబ్బందులకు గురి చేస్తున్నారని వారి వైఖరి మార్చుకోవాలని ఎం ఇ ఓ కు టీఎస్ యుటిఎఫ్ టేకుల పల్లి మండల నాయకులు ప్రాతినిధ్యం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షురాలు వి.వరలక్ష్మి, అధ్యక్షులు కె.వెంకటేశ్వర్లు.ప్రధాన కార్యదర్శి బి.నరసింహారావు. ఉపాధ్యక్షులు బి.మాన్సింగ్.కోశాధికారి బి.రాంజీ, మండల కార్యదర్శులు రాంచందర్, సోషల్ మీడియా కన్వీనర్ బాలు నాయక్ వీరన్న, బి.మంగీలాల్, బి.నాను, జోస్పిన్ తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్.. ఉప సర్పంచ్ లకు సన్మానం



జయభేరి, ఇల్లందు రూరల్ :

గత ఐదు సంవత్సరాల నుండి ఇల్లందు మండలం, కొమ్ముగూడెం గ్రామ పంచాయితీ ప్రజలకు కు సేవలు అందించిన గ్రామ సర్పంచ్ సూర్నపాక రామయ్యకు, ఉప సర్పంచ్ తాటి రాంబాబు కు శాలువాలు కప్పి సన్మానం చేశారు. ఈ కార్యక్రమం లో గ్రామ పంచాయతీ కార్యదర్శి మౌనిక, ఎంపిటిసి తాటి యశోద, వార్డు మెంబర్లు, పంపు ఆపరేటర్ శ్రవణ్, గ్రామ పంచాయతీ కార్మికులు పెనక బాలరాజు, గుగ్గిళ్ల వెంకటమ్మ, కొండ్రు భద్రయ్య, కల్తీ రాజు, చింతల భాగ్యలక్ష్మి, పూసం నాగేష్, గ్రామప్రజలు బండి కిరణ్ గౌడ్,చాట్ల సంపత్ గౌడ్, ఇల్లందుల వెంకన్న గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# కీచక ఉపాధ్యాయుడు

- ఉపాధ్యాయుడిని కఠినంగా శిక్షించాలి
- మహిళా సంఘాలు, విద్యార్థి సంఘాల డిమాండ్.

జయభేరి, ఇల్లందు :

విద్యాబుద్ధులు నేర్పించాల్సిన ఉపాధ్యాయులు విద్యార్థుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తున్న ఘటనలు ప్రస్తుత సమాజంలో రోజురోజుకు పెరిగిపోతున్నాయి. తల్లిదండ్రుల తర్వాత అత్యున్నత స్థానం గురువులదేనని విద్యతోపాటు సమాజంలో సరైన నడవడిక నేర్పించాల్సిన కొందరు ఉపాధ్యాయులు విద్యార్థుల పట్ల వెకిలి చేష్టలు చేష్టలు చేస్తూ ఉపాధ్యాయ వృత్తికే చెడ్డ పేరు తీసుకొస్తున్నారు.

ఇల్లందు సింగరేణి ప్రాథమిక పాఠశాలలో జరిగిన ఘటన వివరాలు ఇలా ఉన్నాయి. స్థానిక ఇల్లందు సింగరేణి ప్రాథమిక పాఠశాలలో ఒక ఉపాధ్యాయుడు




విద్యార్థుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తూ వెకిలి చేష్టలు చేసిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఆయా ఉపాధ్యాయుడు గతంలో కూడా విద్యార్థినిల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించాడని విద్యార్థి సంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు.

మహోన్నతమైన ఉపాధ్యాయ వృత్తిలో ఉన్న ఉపాధ్యాయుడు తమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల భవిష్యత్తు దృష్టిలో పెట్టుకుని ఉన్నత స్థానానికి చేరవేసే విధంగా తీర్చిదిద్దే విధంగా బాధ్యత మెలగాల్సింది పోయి అసభ్య పదజాలంతో మాట్లాడుతూ చెప్పకూడని చోట తాకుతూ విద్యార్థులను మానసికంగా వేధిస్తున్నాడని విద్యార్థినుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని వారి తల్లిదండ్రులు ఎవరికీ చెప్పుకోలేక మనోవేదన పడుతున్నారు. విషయం కాస్త పాఠశాలలో పెద్ద సమస్యగా మారడంతో స్థానిక జీఎం కార్యాలయం వరకు వెళ్ళింది. విద్యార్థుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన ఉపాధ్యాయుడిపై అధికారులు తక్షణమే విచారణ జరిపి కఠినంగా శిక్షించాలని పలువురు విద్యార్థి సంఘాలు, మహిళా సంఘాలు కోరారు. లేనిపక్షంలో పాఠశాల ఎదురుగా బైఠాయించి పోరాటం చేస్తామని హెచ్చరించారు.

# పంచాయితీలకు ప్రత్యేక అధికారులు

జయభేరి, టేకులపల్లి :

గ్రామపంచాయితీలలో సర్పంచుల పదవీకాలం ముగియడంతో పంచాయితీ పాలనకు ప్రత్యేక అధికారులను నియమించారు. గురువారం టేకులపల్లి మండలంలో ఉన్న 36 గ్రామపంచాయితీలకు నేటి నుండి ప్రత్యేక అధికారుల పర్యవేక్షణలో పాలన సాగనున్నది. మొత్తం 36 గ్రామపంచాయితీలకు 17 మంది ప్రత్యేక అధికారులుగా నియమించారు ఆడిషనల్ కలెక్టర్. గంగారం,చింతోనిచెలక,మేళ్లమడుగు గ్రామపంచాయితీలకు ఏఓ అన్నపూర్ణ. బోడు, ఆర్సీపేట,ఎర్రాయిగూడెం గ్రామపంచాయితీలకు ఎంపీఓ గణేష్ గాంధీ, టేకులపల్లి, దాస్తోండ పంచాయితీలకు ఎంపీడీఓ వీరబాబు, గోలియతండ, బేతంపూడి పంచాయితీలకు తాసీల్దార్ కృష్ణవేణి,గొల్లపల్లి, శంభునిగూడెం డా.సంతోష్, బర్లగూడెం,కొప్పురాయి డీటి ముత్తయ్య, మొక్కంపాడు, పెట్రాం చెలక సీతమ్మ, బిల్లుడుతండ,చంద్రుతండ పార్వతి, ముత్యాలంపాడు క్రాస్రోడ్,ప్రెగళ్లపాడు కె.ఎం.తార, కిష్టారం,




లచ్చగూడెం సలార్, తడికలపూడి, తావుర్యతండ రాంబాబు, కోయగూడెం, మద్రాస్తోండ నవీన్ కుమార్, చింతల్లంక, కొత్తతండ(పి) స్వాతి, బద్దు తండ, సులానగర్ సుజిత, రోళ్లపాడు, 9వమైలు తండ రమేష్, కొత్తతండ జి.రాంపురం బుజ్జి కన్నయ్య, సుక్కల బోడు, కుంటల్ల దేవా లను ప్రత్యేక అధికారులుగా నియమించారు. వీరి ఆధ్వర్యంలో పంచాయతీలలో పాలన సాగుతుంది.




## గ్రామపంచాయతీలో ఘనంగా వీడ్కోలు

జయభేరి, ఇల్లందు రూరల్ :

ఐదు సంవత్సరాల పదవీ కాలం పూర్తి చేసుకున్న సర్పంచ్ రవి , ఉప సర్పంచ్ శ్రీనివాస్ పాసి,వార్డు సభ్యులు కొడెం కృష్ణ,పద్మ, కృష్ణవేణి,లక్ష్మి సి ఎస్ పి బస్తి గ్రామపంచాయతీ పాలకవర్గం ను కార్యదర్శి లక్ష్మణ్ ఆధ్వర్యంలో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాములు ,అంగన్వాడీ టీచర్ వెంకటమ్మ, పద్మావతి, ఆశా కార్యకర్త రాంబాయి, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## కష్టానికి తగ్గ ప్రతిఫలం

- స్టాఫ్ నర్స్ ఉద్యోగం సాధించిన గిరిజన బిడ్డ




జయభేరి, టేకులపల్లి :

కోక్యతండ గ్రామానికి చెందిన భానోత్ మౌనిక లంబాడి సామాజిక వర్గానికి చెందిన యువతీ ఉద్యోగాల పోటీ ప్రపంచంలో ఉద్యోగం సాధించడం కష్టం గా ఉన్న పరిస్థితిలలో పేద కుటుంబం నుంచి వచ్చినటువంటి ఆమె ఎన్నో కష్టనష్టాలను అధిగమించి స్టాఫ్ నర్స్ గా ఉద్యోగం సాధించడం తన ఊరిలో అందరూ ప్రశంసించడం సంతోషకరంగా ఉందని భానోత్ మౌనిక వెల్లడించింది. భానోత్ మౌనిక తల్లి రజియా. తండ్రి బానోత్ రాములు (లేటు) తండ్రి లేకపోయినా కష్టపడి చదువుకున్న మౌనికకు ఉద్యోగం రావడం తన తల్లికి ఆనందానికి అవధులు లేవని చెప్పుకొచ్చారు.

# బొగ్గు ఉత్పత్తి వివరాలు వేల్లడించిన జీఎం

జయభేరి, ఇల్లందు సింగరేణి :

ఇల్లందు ఏరియా జిఎం కార్యాలయంలో గురువారం ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో జనవరి నెల బొగ్గు ఉత్పత్తి ఉత్పాదకత వివరాలను ఏరియా జి.యం జాన్ ఆనంద్ తెలిపారు. జనవరి2024 నెలకు నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి 4.80 లక్షల టన్నులకు గాను 4.74 లక్షల టన్నుల బొగ్గు తీసి మొత్తం 99 శాతం ఉత్పత్తి చేయడం జరిగిందన్నారు. అలాగే 1.84 లక్షల టన్నుల బొగ్గు రైల్వే మార్గం ద్వారా, 0.59 లక్షల టన్నులు రోడ్డు మార్గం ద్వారా మరియు ఆర్.సి.హెచ్.పి ద్వారా 1.63 లక్షల టన్నులు మొత్తం 4.06 లక్షల టన్నుల బొగ్గు బట్వాడా చేయడం జరిగింది. జనవరి నెలలో 50 రేకుల ద్వారా బొగ్గు రవాణా చేసామని




తెలిపారు. రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తికి కృషి చేయడం పట్ల సంబంధిత అధికారులు ఉద్యోగులను, సూపర్వైజర్లను జి.యం ప్రత్యేకంగా అభినందించారు. ఈ సమావేశంలో ఏ.జి.ఎం(ఐ.డి) యం.గిరిధరరావు, డి.జి.యం.(పర్సనల్) జి.వి.మోహన్ రావు, డాక్టర్ మల్ల రెడ్డి, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ సాయి స్వరూప్ తదితరులు పాల్గొన్నారు.

## నిరాశ మిగిల్చిన బడ్జెట్



జయభేరి, ఇల్లందు :

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మధ్యంతర బడ్జెట్ పార్లమెంట్ ఎన్నికలను దృష్టితో పెట్టినదే తప్ప బడుగు బలహీన వర్గాలకు గిరిజన,దళిత, మైనారిటీ, వెనకబడిన తరగతుల ప్రజానీకానికి, మధ్యతరగతి ప్రజలకు నిరాశ పర్చే విధంగా ఉన్న బడ్జెట్ అని సిపిఎం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ సభ్యులు అబ్దుల్ నబి అన్నారు. ఈ మధ్యంతర (తత్కాలిత) బడ్జెట్ పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో పెట్టినది.దీని కాలపరిమితి నాలుగు నెలలు ఎన్నికల అనంతరం కొత్త ప్రభుత్వం పూర్తి బడ్జెట్ పార్లమెంట్ లో ప్రవేశ పెడుతుందని ఆయన అన్నారు. ఈ తాత్కాలిక బడ్జెట్ ను ప్రధాని నరేంద్ర మోడీ ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ను పోగడడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రతీ అంశాన్ని ఎన్నికల లో లబ్ది పొందేందుకు మసిబూసి మారేడు కాయ చేసే విధంగా ఉన్నదని ప్రజలు వాస్తవాలను గ్రహించాలని ఆయన అన్నారు.

# విద్యారంగంపై అబద్ధాలతో కూడిన బడ్జెట్

- విలేకరుల సమావేశంలో ఎస్ఎఫ్ఐ రాథోడ్ సంతోష్

జయభేరి, మేడ్చల్ :

కేంద్ర ఓటాన్ బడ్జెట్ ప్రవేశ పెడుతూ బడ్జెట్ సమావేశాల్లో దేశ ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ వాస్తవాలకు బహు దూరంగా మాట్లాడారని ఎస్ఎఫ్ఐ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ప్రధాన కార్యదర్శి రాథోడ్ సంతోష్ అన్నారు. గురువారం కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ పై విలేకరులతో మాట్లాడారు. ఉన్నత విద్యారంగంలో 28% విద్యార్థినీల ఎన్ రోల్ మెంట్ పెరిగిందనడం, సైన్స్, టెక్నాలజీ ఇంజనీరింగ్, మెడికల్ విభాగాల్లో విద్యార్థినీల చేరిక 43% గా ఉందని ప్రపంచంలోనే ఇది అత్యుత్తమమైనది అనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. బిజెపి అధికారం చేపట్టాక విద్యార్థినీలు చదువులకు దూరమయ్యారని, కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తు



న్న కేంద్రీయ విశ్వవిద్యాలయాల్లో, కేంద్రీయ పాఠశాలల్లో, నవోదయల్లో కనీస మౌలిక సదుపాయాలు లేవని అన్నారు. స్కిల్ ఇండియా ఏర్పాటు చేసి 1.8 కోట్ల మంది యువతను స్కిల్డ్ యువతగా తీర్చిదిద్దామనని తెలిపారని, ఎన్ని లక్షల యువతకు ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించాలో సమాధానం చెప్పాలన్నారు. నూతన ఐటిఐ లు, ఐఐటీలు, మెడికల్ కళాశాలలు, ఐఐఎం లు ఏర్పాటు చేసినట్లు గొప్పలు చెప్పారని, కానీ ఆయా కళాశాలలో మౌలిక సదుపాయాల కొరత విద్యార్థులను తీవ్రంగా వేధిస్తోందని అన్నారు. ప్రభుత్వమే 390కి పైగా ప్రైవేటు యూనివర్సిటీలకు అనుమతులిచ్చి ప్రభుత్వ యూనివర్సిటీలను నిర్వీర్యం చేశారన్నారు. ఏకలవ్య పాఠశాలలు, సైనిక స్కూల్స్ తదితర ఏర్పాటు చేసినట్లు చెప్పిన దేశంలో నూతన విద్యాసంస్థలు ఏక్కడ ప్రారంభం కాలేదు. నూతన విద్యావిధానం అనుగుణంగా బడ్జెట్ కేటాయింపులు విద్యారంగానికి లేవని, నూతన విద్యావిధానం పేరుతో విద్యారంగానికి ప్రైవేటు, కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పే కుట్రలు చేస్తుందని ఎస్ఎఫ్ఐ సంతోష్ అభిప్రాయం వ్యక్తం చేశారు. దేశంలో విద్యాప్రమాణాలు పెరగాలంటే బడ్జెట్ కేటాయింపులు పెరగాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తోంది.

# విద్యారంగంపై రివ్యూ



జయభేరి, హైదరాబాద్, ఫిబ్రవరి 1

ఇందిరమ్మ రాజ్యం స్థాపనలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం విద్య వ్యవస్థను బలోపేతం చేసేందుకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. బుధవారం డా. బిఆర్ అంబేద్కర్ సచివాలయంలో 2024, 25 వార్షిక బడ్జెట్కు సంబంధించి విద్య శాఖ రూపొందించిన ప్రతిపాదనలపై మంత్రి పొన్నం ప్రభాకర్తో కలిసి అధికారులతో సమీక్ష నిర్వహించారు. విద్యా శాఖలో అమలవుతున్న పథకాలు, విద్య వ్యవస్థ నిర్వహణ గురించి అధికారులు ఈసందర్భంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేశారు. ఆనంతరం సమీక్షలో డిప్యూటీ సీఎం భట్టి మాట్లాడుతూ.. అసెంబ్లీ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలులో భాగంగా ప్రతి మండలంలో ఇంటర్ నేషనల్ స్కూల్ ఏర్పాటుకు కసరత్తు చేస్తున్నామని చెప్పారు. ఇంటర్ నేషనల్ స్కూల్స్ ఏర్పాటు కోసం కావాల్సిన భూములను గుర్తించాలని అధికారులకు అదేశాలు ఇచ్చామన్నారు. విద్యా బోధన, వసతుల కల్పన గురించి విద్య శాఖ ఉన్నతాధికారులను ఆధ్యయనం చేసి నివేదిక ఇవ్వాలని కోరారు. ప్రయివేటుకు దీటుగా ప్రభుత్వ యూనివర్శిటీల్లో ఉపాధి కోర్సులను తీసుకురావాలని సూచించారు. యూనివర్శిటీల నుంచి బయటకు వచ్చిన వారు ఉద్యోగాలు పొందే విధంగా కోర్సులు ఉండాలన్నారు.ప్రపంచీకరణ నేపథ్యంలో ప్రయివేటు వర్సిటీల్లో ఏం కోర్సులు ఉన్నాయి? మన వద్ద వాటిని ఏలా అభివృద్ధి చేయాలన్నదానిపై ఆలోచన చేయాలన్నారు. ఖమ్మం, ఆదిలాబాద్ జిల్లాలో యూనివర్సిటీలు లేనందున ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. అనుమతులు లేకుండా కొన్ని ప్రయివేటు యూనివర్సిటీలు అడ్మిషన్లు ఇచ్చి పిల్లల భవితవ్యాన్ని ప్రశ్నార్థకంగా మార్చిన వారిపై ఏలాంటి చర్యలు తీసుకున్నారని అడిగారు. ఇంటర్మీడియట్ బోర్డు మార్గ దర్శకాలు, నిబంధనల ప్రకారం విద్య సంస్థల నిర్వహణ ఉండేలా అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు. నిబంధనలు పాటించని కళశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్ విద్యా సంస్థలను తనిఖీలు చేసి నివేదిక ఇవ్వాలన్నారు. ఈ విషయంలో అధికారులు ఉదాసీనంగా వ్యవహరిస్తే ఉపేక్షించమన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలకు విద్యుత్ సౌకర్యం కల్పించడానికి సోలార్ విద్యుత్తు ఉత్పత్తి చేయడానికి ఆ భవనాలను విద్యుత్తు శాఖ ప్రిన్సిపల్ సెక్రటరికి అప్పంగించాలన్నారు. బాసర త్రిబుల్ ఐటి నిర్వహణ గురించి ఆరా తీశారు. విద్యార్థుల తల్లిందండ్రులు ఆసంతృప్తి చేయడానికి కారణాలు ఏంటని అడిగారు. రాష్ట్రంలో మరో త్రిపుల్ ఐటీ అవసరం ఉందా అని అధికారులను అడిగి తెలుసుకున్నారు.రాష్ట్రంలో 84 శాతం జనాభా ఉన్న నిరుపేదలను దృష్టిలో పెట్టుకొని పాలసీలు రూపొందించాలని అధికారులకు సూచించారు. కనీస వసతులు లేనటువంటి విద్యా సంస్థలు సైతం వేలల్లో ఫీజులు వసూలు చేస్తున్నాయని వీటి నియంత్రణ చేయాల్సిన అవసరం ఉందన్నారు. పాఠశాల మొదలు యూనివర్సిటీల వరకు ఫీజుల నియంత్రణకు ముసాయిదా సిద్ధం చేస్తే బలమైన చట్టం తీసుకొచ్చేందుకు ప్రభుత్వం పరిశీలిస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో డిజిటల్ క్లాస్ గదులు ఏర్పాటుకు టెండర్లు పలిచి ఆరు నెలలైన ఎందుకు పూర్తి స్థాయిలో ఏర్పాటు చేయలేకపోయారని అడిగారు. ఈ సమావేశంలో ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, విద్యశాఖ ప్రిన్సిపల్ సెక్రటరి బుర్ర వెంకటేశం, కమిషనర్ శ్రీ దేవసేన, ఫైనాన్స్ శాఖ జాయింట్ సెక్రటరీ హరిత, డిప్యూటి సీఎం సెక్రటరీ కృష్ణభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



## సిఎం పర్యటనకు పకడ్బందీగా ఏర్పాట్లు

◆ మంత్రి సీతక్క

జయభేరి, అదిలాబాద్ :

సీఎం రేవంత్ రెడ్డి జిల్లాకు పర్యటనకు రానున్న నేపథ్యంలో పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలనీ పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి డి.అనసూయ సీతక్క అధికారులను ఆదేశించారు... గురువారం నాడు ఇంద్రవెల్లి, కేస్లాపూర్ లలో సిఎం పర్యటన ఏర్పాట్లను స్థానిక ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పి.ఎస్ తో కలిసి ఆమె పరిశీలించారు... ఈ సందర్భంగా అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ.. ఫిబ్రవరి 2 న రాష్ట్ర ముఖ్యమంత్రి ఇంద్రవెల్లి, కేస్లాపూర్ పర్యటన నేపథ్యంలో అధికారులు సమన్వయంతో ఏర్పాట్లను చేపట్టాలని ఆదేశించారు... నాగోబా దేవాయంలో ప్రత్యేక పూజలు, పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, స్టాల్ సందర్శన, అలాగే దర్బార్ హాల్ లో అధికారులతో నిర్వహించున్న సమావేశం సిఎం పాల్గొంటారని తెలిపారు.... అనంతరం ఇంద్రవెల్లి మండల కేంద్రంలోని అమరుల స్తూపం వద్ద స్మృతి వనం ఏర్పాటు అనంతరం బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు... ఈ కార్యక్రమాలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన ఏర్పాట్లను సమర్థవంతంగా చేపట్టాలని ఆమె ఆదేశించారు.. అనంతరం ఇంద్రవెల్లి అమరుల స్తూపం వద్ద మంత్రి, ఎమ్మెల్యే, అధికారులు నివాళులు అర్పించారు...
అంతకుముందు నాగోబా దర్శనం, హెలి ప్యాడ్, దర్బార్ హాల్, ఇంద్రవెల్లి స్తూపం వద్ద చేపడుతున్న ఏర్పాట్లను కలెక్టర్, ఎస్పీ, ఎమ్మెల్యే, పిఓ లతో కలిసి మంత్రి పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేసారు... ఈ పర్యటనలో జిల్లా ఎస్పీ గౌస్ అలాం, ఇంచార్జి పిఓ ఖుష్బూ గుప్త, శిక్షణ సహాయ కలెక్టర్ వికాస్ మోహతో, ఆలయ కమిటీ సభ్యులు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు...

# దరఖాస్తులు స్వీకరిస్తున్న కాంగ్రెస్

జయభేరి, హైదరాబాద్, ఫిబ్రవరి 1:



లోక్ సభ ఎన్నికల్లో పోటీ చేయాలనుకునే ఆశావహుల నుంచి తెలంగాణ కాంగ్రెస్ అప్లికేషన్లు ఆహ్వానించింది. ఫిబ్రవరి 3 వరకు అప్లికేషన్లు స్వీకరించనున్నారు తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపు ఉత్సాహంతో ఉన్న కాంగ్రెస్ పార్టీ రాబోయే పార్లమెంట్ ఎన్నికలపై ఫోకస్ పెట్టింది. సార్వత్రిక ఎన్నికల్లో సత్తా చాటేందుకు పావులు కదుపుతుంది. ఈ క్రమంలోనే ఎంపీ అభ్యర్థులను ఎంపిక చేసే ప్రక్రియ ప్రారంభించింది. ఫిబ్రవరి 3 వరకు అప్లికేషన్లను స్వీకరించనుంది. ఇందుకోసం హైదరాబాద్ లోని గాంధీభవన్ లో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేసింది. ఎస్సీ, ఎస్టీ,దివ్యంగ అభ్యర్థులకు దరఖాస్తు ఫీజు రూ. 25 వేలుగా నిర్ణయించింది. ఇక మిగిలిన అభ్యర్థులకు అప్లికేషన్ ఫీజు రూ. 50,000గా పార్టీ నిర్ణయించింది. అప్లికేషన్ ఫీజు మొత్తాన్ని డీడీ రూపంలో చెల్లించాలని అభ్యర్థులకు పార్టీ సూచించింది. దరఖాస్తు ఫార్మ్స్ ఆన్లైన్ లో అందుబాటులో ఉన్నాయని గాంధీ భవాన్ సిబ్బంది ప్రకటించారు. రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల సమయంలోనూ కాంగ్రెస్ పార్టీ ఇదే విధానాన్ని అవలంబించింది. ఇప్పుడు కూడా ఇదే సూత్రాన్ని పాటిస్తోంది. తెలంగాణలో అధికారం దక్కించుకున్న కాంగ్రెస్ పార్టీ రాబోయే పార్లమెంట్ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. తెలంగాణలో మొత్తం 17 లోకసభ స్థానాలు ఉండగా 2019 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కేవలం మూడు స్థానాల్లో మాత్రమే గెలిచింది. ప్రస్తుతం సీఎంగా ఉన్న రేవంత్ రెడ్డి 2019 ఎన్నికలో మల్కాజిగిరి నుంచి....నల్గొండ నుంచి ఉత్తమ కుమార్ రెడ్డి, అలాగే భువనగిరి నుంచి కోమటిరెడ్డి వెంకటరెడ్డి గెలిచారు. ఆ ఎన్నికల్లో బీఆర్ఎస్ 9 స్థానాలను కైవసం చేసుకుంది. ఇక కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీకి నాలుగు సీట్లు దక్కించుకుంది. కాగా ఈసారి లోక్ సభ ఎన్నికలపై కాంగ్రెస్ పార్టీ, సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక ఫోకస్ పెట్టారు. మరోవైపు అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ముందుకు సాగుతున్నారు.
అప్లికేషన్ ఫామ్ లో పోటీ చేయాలనుకునే అభ్యర్థుల ముందు పార్టీ 17 డిక్లరేషన్ లను పెట్టింది. "పార్టీ నన్ను ఎన్నికల్లో అభ్యర్థిగా ప్రకటించని పక్షంలో పార్టీకి వ్యతిరేకంగా నామినేషన్ దాఖలు చేయనని డిక్లరేషన్ ఇవ్వాలని కోరింది. అలాగే నేను కట్నం తీసుకోను, ఇవ్వను అని, హింసకు తావివ్వకుండా, స్త్రీల గౌరవాన్ని నిలబెడతానని పార్టీ ప్రోటోకాల్ పాటించడంతో పాటు మత, కుల రాజకీయ సంస్థలతో అనుబంధం కలిగి ఉండనని, కులమత భావాలను ప్రోత్సహించే ఇలాంటి సమావేశాలకు హాజరుకానని డిక్లరేషన్ ఇవ్వాలని అభ్యర్థులను కోరింది. ఏ క్రిమినల్ ఎలిమెంట్ తోనూ ఎలాంటి సంబంధాన్ని కలిగి ఉండనని, ఎన్నికల తేదీ నుంచి మూడు నెలల వ్యవధిలో ఆస్తి రిటర్న్లు, ప్రతి సంవత్సరం ఆస్తులు వివరాలను సమర్పిస్తానని తదితర అంశాలపై డిక్లరేషన్ ఇవ్వాలని కోరింది. అలాగే ఏఐసీసీ, వర్కింగ్ కమిటీ లేదా సెంట్రల్ పార్లమెంట్ బోర్డు ద్వారా నిర్దేశించిన ఆదేశాలను అనుసరించడంతో పాటు పార్టీ జారీ చేసే విప్ లను పాటిస్తానని సంతకంతో ప్రతిజ్ఞ చేస్తున్నట్లు సంతకం చేసి అప్లికేషన్ ఇవ్వాలని ఆశావహులను కోరింది.తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి ఇంద్రవెల్లి సభ సెంటిమెంట్ గా మారింది. గతంలో దళిత గిరిజన దండోరా కార్యక్రమంలో పిసిసి అధ్యక్షులుగా పాల్గొన్నారు. ప్రస్తుతం మరోసారి ఇంద్రవెల్లి సభకు సీఎం హోదాలో రేవంత్ రెడ్డి హాజరు కానున్నారు.
దళిత గిరిజన దండోరా కార్యక్రమం విజయవంతమైన విషయం తెలిసిందే. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా తెలంగాణలో జిల్లాల పర్యటన చేస్తున్న నేపథ్యంలో సెంటిమెంట్ గా భావించి ఆదిలాబాద్ జిల్లాలోని ఇంద్రవెల్లి నుంచి పార్లమెంట్ ఎన్నికల శంఖారావం పూరించాలని రేవంత్ భావిస్తున్నట్లు సమాచారం. ఈ మేరకు త్వరలో ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలతో, డీసీసీ అధ్యక్షులతో సమీక్ష సమావేశం నిర్వహించనున్నట్లు తెలుస్తుంది. ఆదిలాబాద్ జిల్లాలోని ఖానాపూర్ నియోజకవర్గంలో ఇంద్రవెల్లి సభకు స్థానిక ఎమ్మెల్యే వెడల్ బుజ్జి పటేల్, నిర్మల్ జిల్లా డీసీసీ అధ్యక్షులు, హరిరావు మంచిర్యాల జిల్లా ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావులు సీఎం సభను పకడ్బందీగా నిర్వహించాలని ఏర్పాట్లు చేస్తున్నారు. గతంలో దళిత గిరిజన దండోరా ఏ విధంగా సక్సెస్ అయిందో అదే విధంగా ఇప్పుడు కూడా సక్సెస్ చేయాలని మండల స్థాయిలోని నాయకులకు ఆదేశించారు

## రాజగోపాలరెడ్డికి మంత్రి పదవి..?

జయభేరి, నల్గొండ, ఫిబ్రవరి 1:

తెలంగాణ మంత్రివర్గ విస్తరణలో చోటు కోసం ఆశావహులు ఎదురు చూస్తున్నారు. బడ్జెట్ సమావేశాల్లోపు పూర్తిస్థాయిలో మంత్రివర్గాన్ని విస్తరించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కసరత్తు చేస్తున్నారని ప్రచారం జరుగుతోంది. దీంతో కేబినెట్ బెర్త్ కోసం ఆశవాహులు తమ ప్రయత్నాలను ముమ్మరం చేశారు. ప్రస్తుతం కేబినెట్లో అన్ని జిల్లాలకు ప్రాతినిధ్యం లేదు. ఈ నేపథ్యంలో ఈసారి ఎవరికి చోటు దక్కచ్చు అనేదానిపై రాష్ట్ర వ్యాప్తంగా ఉత్కంఠ నెలకొంది. ఈసారి మంత్రివర్గ విస్తరణలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి వరించేనా..? హాట్ టాపిక్గా మారింది. సోదరుడు కోమటిరెడ్డి వెంకటరెడ్డి మంత్రి పదవి రాజగోపాల్ రెడ్డికి అడ్డంకిగా మారుతుందా..? పార్టీలో చేరిన సమయంలో ఇచ్చిన మంత్రి పదవి హామీని అధిష్టానం నిలబెట్టుకుందా..? ఉమ్మడి నల్లగొండ జిల్లాకు మూడో మంత్రి పదవి దక్కుతుందా..? మంత్రి పదవిపై కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆశలు ఎలా ఉన్నాయి..? అన్న జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.అసెంబ్లీ ఎన్నికల్లో విజయ దుందుభి మోగించిన కాంగ్రెస్,పార్లమెంటు ఎన్నికల్లోనూ తడాఖా చూపించాలని భావిస్తోంది. ఇందు కోసం సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక వ్యూహాలతో పార్లమెంట్ ఎన్నికల్లో క్లిన్ స్విప్ చేయాలని భావిస్తున్నారు. తాజాగా గవర్నర్ కోటాలో ప్రొఫెసర్ కోదండరాం, మీర్ అలీ ఖాన్లను ఎమ్మెల్సీలుగా నామినేట్ అయ్యారు. వీరిలో కోదండరాంను కేబినెట్లోకి తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి భావిస్తున్నారట. దీంతో బడ్జెట్ సమావేశాల్లోపు పూర్తిస్థాయిలో మంత్రివర్గాన్ని విస్తరణకు సీఎం రేవంత్ కసరత్తు చేస్తున్నారట. ఈ నెలాఖరులోపు కసరత్తును పూర్తి చేసి అధిష్ఠానం ఆమోదంతో ఫిబ్రవరి ఫస్ట్ వీక్ లో కేబినెట్ను విస్తరించనున్నారని పార్టీలో ప్రచారం జరుగుతోంది.ప్రస్తుతం సీఎం సహా కేబినెట్లో 12 మంది ఉన్నారు.
మరో ఆరుగురికి విస్తరణలో ఛాన్స్ దక్కనుంది. కాగా ప్రస్తుతం మంత్రివర్గంలో రేవంత్ సహా నలుగురు రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారు ఉన్నారు. మంత్రివర్గ విస్తరణలో రెడ్డి సామాజిక వర్గానికి చెందిన ఒకరికి ఈసారి అవకాశం దక్కవచ్చని సమాచారం. కోమటిరెడ్డి రాజగోపాల్రెడ్డి తోపాటు ఉమ్మడి నిజామాబాద్ జిల్లాకు చెందిన మాజీ మంత్రి సుదర్శన్రెడ్డి, కోదండరాం, మల్ రెడ్డి రంగారెడ్డి పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. అయితే కోమటిరెడ్డి రాజగోపాల్రెడ్డి కూడా తన ప్రయత్నాలు చేస్తున్నారు.ఉమ్మడి నల్గొండ జిల్లాలో కోమటిరెడ్డి బ్రదర్స్ కాంగ్రెస్ బ్రాండ్ ఇమేజ్కు కేరాఫ్ అడ్రస్గా ఉన్నారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి 2009లో భువనగిరి ఎంపీగా, ఆ తర్వాత నల్లగొండ స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా విజయం సాధించారు. 2018లో కాంగ్రెస్ తరపున మునుగోడు నుంచి ఎమ్మెల్యేగా గెలిచారు. ఆ తర్వాత బీజేపీలో చేరిన రాజగోపాల్ రెడ్డి, తిరిగి అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ లో చేరి 2023లో మునుగోడు నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. పార్టీలో చేరే సమయంలో మంత్రి పదవి ఇస్తామని అధిష్టానం హామీ ఇచ్చిందట. ఇప్పటికే రేవంత్ మంత్రి వర్గంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా నుండి సోదరుడు కోమటిరెడ్డి వెంకటరెడ్డి తోపాటు ఉత్తమ్ కుమార్ రెడ్డిలు ఉన్నారు.అయితే సతీమణి లక్ష్మీకి భువనగిరి పార్లమెంటు టికెట్ ఆశించిన రాజగోపాల్ రెడ్డి మంత్రి పదవి కోసమే ఎంపీ టికెట్ బరి నుండి కూడా తప్పుకున్నారట.



## సర్పంచ్ శ్రీనునాయక్ కు పదవి విరమణ ఆత్మీయ సన్మానం

జయభేరి, దేవరకొండ :

దేవరకొండ సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పదవి విరమణ మహోత్సవంలో సర్పంచుకు సన్మానం చేసిన జర్నలిస్టులు. దేవరకొండ మండలం మర్రిచెట్టు తండా సర్పంచ్ నేనావత్ శ్రీను నాయక్ పదవీ విరమణ సందర్భంగా TUWJ143 దేవరకొండ డివిజన్ అధ్యక్షులు కొమ్మినేని ఆంజనేయులుయాదవ్, కోశాధికారి సముద్రాల వేణు ఆధ్వర్యంలో ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు ఘనంగా సన్మానించారు. గురువారం మర్రి చెట్టు తండాలో జాతీయ ఉత్తమ సర్పంచ్ అవార్డు గ్రహీత నేనావత్ శ్రీను నాయక్, ఉపసర్పంచ్ శ్రీను, మరియు వార్డు సభ్యులకు వివిధ పార్టీల నాయకులు, గ్రామస్థులు ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. పెద్దఎత్తున శాలువాలతో, మెమొంటోలతో ఘనంగా సన్మానించారు. మర్రిచెట్టు తండాను అన్ని విధాలుగా అభివృద్ధి చేయడంతో పాటు జాతీయ స్థాయిలో మర్రిచెట్టుతకు గుర్తింపు తీసుకువచ్చారని పలువురుసర్పంచ్ శ్రీను నాయక్ ను ప్రశంసలతో ముంచెత్తారు. గ్రామంలో అన్ని రకాల మౌలిక వసతులు, రోడ్లు, మురికి కాలువలు, వీధి దీపాలు, నీటి వసతి తో చెట్ల పెంపకం, అన్ని రకాల అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి చేసినందుకు తనకు ఈ గుర్తింపు వచ్చినట్లు సర్పంచ్ శ్రీనునాయక్ పేర్కొన్నారు. సన్మాన కార్యమంలో పాల్గొని తనను గౌరవించిన, తనకు సహకరించిన ప్రతి ఒక్కరికీ సర్పంచ్ శ్రీనునాయక్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో TUWJ143 డివిజన్ నాయకులు బిజిలి లింగం, వంగాల రమేష్ చారి, నర్రా భానుచందర్, సంకోజు మణికంఠచారి తదితరులు పాల్గొన్నారు.

## శివాని కుటుంబ సభ్యులకు మాజీ ఎమ్మెల్యే ప్రగాఢ సానుభూతి



జయభేరి, దేవరకొండ :

దేవరకొండ పట్టణానికి చెందిన ఇడుకుల శివాని మృతి బాధాకరం అని నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.గురువారం దేవరకొండ పట్టణంలో శివాని కుటుంబ సభ్యులకు మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఆమె కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.ఆయన వెంట కౌన్సిలర్ ముడవత్ జయప్రకాష్ నారాయణ, నల్లగసు సత్యనారాయణ, గుద్దేటి సత్యం, బొడ్డుపల్లి కృష్ణ, పాత్లవత్ లక్ష్మణ్, తదితరులు ఉన్నారు.

## చిత్తనురి రాముడు మృతి బాధాకరం


◆ దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్



జయభేరి, దేవరకొండ :

దేవరకొండ పట్టణానికి చెందిన చిత్తనురి రాముడు మృతి బాధాకరం అని నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. ఆయన మృత దేహానికి మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. ఆయన వెంట కౌన్సిలర్ ముడవత్ జయప్రకాష్ నారాయణ, నల్లగసు సత్యనారాయణ, గుదేటి సత్యం, బొడ్డుపల్లి కృష్ణ, పాత్లవత్ లక్ష్మణ్, తదితరులు ఉన్నారు.

## గ్రామపంచాయతీ సభ్యుల పదవి విరమణ ఆత్మీయ సమ్మేళనం



జయభేరి, దేవరకొండ :

దేవరకొండ మండలం మర్రిచెట్టు తండాలో గురువారం గ్రామపంచాయతీ సర్పంచ్ మరియు పాలకవర్గం పదవీ విరమణ ఆత్మీయ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. మర్రి చెట్టు తండా సర్పంచ్, జాతీయ ఉత్తమ సర్పంచ్ అవార్డు గ్రహీత నేనావత్ శ్రీను నాయక్, ఉపసర్పంచ్ శ్రీను, మరియు వార్డు సభ్యులకు వివిధ పార్టీల నాయకులు, గ్రామస్థులు శాలువాలతో, మెమొంటోలతో ఘన్నగా ఆత్మీయ సన్మానం చేశారు. మర్రిచెట్టు తండాను అన్ని విధాలుగా అభివృద్ధి చేయడంతో పాటు జాతీయ స్థాయిలో తండా పేరును నిలిపినందుకు సర్పంచ్ శ్రీను నాయక్ ను గ్రామస్థులు ప్రశంసలతో కొనియాడారు. గ్రామంలో అన్ని రకాల మౌలిక వసతులు, రోడ్లు, మురికి కాలువలు, వీధి దీపాలు, నీటి వసతి తో చెట్ల పెంపకం, అన్ని రకాల అభివృద్ధి కార్యక్రమాలు చేసినట్లు సర్పంచ్ శ్రీనునాయక్ పేర్కొన్నారు.

# వాళ్ల కోసమే మాట్లాడాను

గత ఏడాది పలువురు అగ్ర కథానాయికలు డీప్‌ఫేక్ వీడియోల బారిన పడటం చర్చనీయాంశంగా మారింది. సాంకేతికతను ఉపయోగించి తారలను అభ్యంతరకరంగా చూపించడం ఇండస్ట్రీని కలవరపెట్టింది. రష్మిక మందన్న, ప్రియాంక చోప్రా, అలియాభట్‌లను లక్ష్యంగా చేసుకొని సృష్టించిన డీప్‌ఫేక్ వీడియోలు సోషల్‌మీడియాలో వైరల్‌గా మారాయి. రష్మిక మందన్న డీప్‌ఫేక్ వీడియోలను రూపొందించిన నిందితున్ని పోలీసులు ఇటీవల అరెస్ట్ చేశారు. ఈ విషయపై గత కొద్దిరోజులుగా తన అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్న రష్మిక మందన్న తాజాగా మరోసారి స్పందించింది. తొలుత ఈ డీప్‌ఫేక్ వీడియోల గురించి స్పందించాలా? వొద్దా అనే సందిగ్ధంలో ఉన్నానని, మహిళల్లో అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో ముందుకొచ్చానని చెప్పింది. 'ఇదే సంఘటన నా కాలేజీ రోజుల్లో జరిగితే బయటకు చెప్పడానికి భయపడేదాన్ని. ఎందుకంటే ఇలాంటి విషయాలపై మాట్లాడితే సమాజం ఎలా స్వీకరిస్తూందోనని భయం. నా సోషల్‌మీడియా ఖాతాల్లో 41 మిలియన్ల ఫాలోవర్స్ ఉన్నారు. ఆ వీడియో గురించి మాట్లాడితే వారంతా రకరకాలుగా రియాక్ట్ అవుతారని భయపడ్డాను. కానీ ఎవరేమనుకున్నా అమ్మాయిల్లో ధైర్యం నింపాలనే లక్ష్యంతో స్పందించాను. ఇలాంటి వీడియోలు మహిళల భావోద్వేగాలను ప్రభావితం చేస్తాయి. మానసిక వేదనకు గురిచేస్తాయి' అని రష్మిక మందన్న చెప్పింది.







# జైలు నుంచి విడుదల.. పుష్ప 2 షూటింగ్‌లో జాయిన్..!

టాలీవుడ్‌తోపాటు పాన్ ఇండియా మూవీ లవర్స్ ఎక్జయిటింగ్‌గా ఎదురుచూస్తున్న మోస్ట్ ఎవెయిటెడ్ ప్రాజెక్ట్ పుష్ప.. ది రూల్. సుకుమార్ డైరెక్షన్‌లో అల్లు అర్జున్ బ్లాక్ బస్టర్ హిట్ కొట్టిన పుష్ప.. ది రైజ్‌కు కొనసాగింపుగా వస్తోంది. ఫస్ట్ పార్టులో శ్రీవల్లిగా అలరించిన కన్నడ భామ రష్మిక మందన్నా మరోసారి ఫీ మేల్ లీడ్ రోల్‌లో సందడి చేయనుంది. తాజాగా పుష్ప 2 షూటింగ్ అప్‌డేట్ వచ్చేసింది. ఈ చిత్రంలో పుష్పరాజ్ స్నేహితుడు కేశవ పాత్రలో జగదీశ్ ప్రతాప్ బండారి నటించాడని తెలిసిందే. సీక్వెల్‌లో కూడా జగదీశ్ బండారి నటిస్తున్నాడు. అయితే ఓ జూనియర్ ఆర్టిస్ట్ సూసైడ్ కేసుకు సంబంధించిన హైదరాబాద్ పోలీసులు జగదీశ్ బండారిని అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో పుష్ప 2 షూటింగ్ వాయిదా పడ్డది. డిసెంబర్ 2023 నుంచి జగదీశ్ బండారి చంచల్‌గూడ జైలులో ఉన్నట్టు టాలీవుడ్ సర్కిల్ సమాచారం. తాజా న్యూస్ ప్రకారం ప్రకారం జగదీశ్ బండారి బెయిల్‌పై విడుదలై.. పుష్ప 2 షూటింగ్‌లో జాయిన్ అయినట్టు ఫిలింనగర్ సర్కిల్ లో ఓ వార్త హల్ చల్ చేస్తోంది. సినిమాలో కీలకంగా వచ్చే గంగమ్మ జాతర సీన్ షూట్‌లో జగదీశ్ బండారి పాల్గొంటున్నట్టు సమాచారం. ఈ చిత్రంలో ఫహద్ ఫాసిల్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్ లో రాబోతున్న ఈ చిత్రానికి రాక్ స్టార్ దేవీ శ్రీ ప్రసాద్ అదిరిపోయే ఆల్బమ్‌ను రెడీ చేశాడట. ఫస్ట్ పార్ట్ పుష్ప..ది రైజ్ తెలుగుతోపాటు విడుదలైన అన్ని భాషల్లో మ్యూజికల్ బ్లాక్ బస్టర్‌గా నిలిచింది. నిర్మాతలకు కాసుల వర్షం కురిపించిన ఈ మూవీ అల్లు అర్జున్‌కు పాన్ ఇండియాక్రేజ్ తెచ్చి పెట్టింది. ఇప్పుడు సీక్వెల్‌తో మరోసారి రికార్డుల మోత మోగించడం ఖాయమని తాజా అప్‌డేట్స్‌తో అర్థమవుతోంది.




# రక్షణ వ్యవస్థ ఉందని మర్చిపోవద్దు

'అమ్మాయిలైనా, అబ్బాయిలైనా మీ అనుమతి లేకుండా ఫొటోలను, వీడియోలను మార్ఫింగ్ చేసి ఎక్కడైనా అశ్లీలంగా ఉపయోగిస్తే అది తప్పు. అయితే, మీకు అండగా ఓ రక్షణ వ్యవస్థ ఉందని మర్చిపోవద్దు. వారికి ఫిర్యాదు చేస్తే వెంటనే చర్య తీసుకోబడుతుందని నేను చెప్పగలను' అంటూ సినీ నటి రష్మిక మందన్నా ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. ఈ సందర్భంగా ఢిల్లీ పోలీసులకు ఆమె ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. 'బాధ్యులను అరెస్టు చేసినందుకు మీకు నా హృదయపూర్వక ధన్యవాదలు. నాకు మద్దతుగా నిలిచి, ప్రేమను పంచిన, రక్షించిన సమాజానికి కృతజ్ఞతలు' అంటూ డీసీపీ ఐఎఫ్ఎస్ఓకు ట్యాగ్ చేశారు. ఇందుకు ఢిల్లీ పోలీసులు స్పందించిస్తూ.. 'ఈ కేసును త్వరగా పరిష్కరించినందుకు సంతోషిస్తున్నాం. ఇలాంటి నేరాలకు వ్యతిరేకంగా గళం విప్పడానికి మహిళలను ప్రోత్సహించేలా మా చర్య ఉందని భావిస్తున్నాం. ఎప్పటికీ శాంతి, సేవ, న్యాయం అనే మా నినాదానికి మేము కట్టుబడి ఉన్నాం' అంటూ రీపోస్టు చేశారు. తన డీప్‌ఫేక్ వీడియోకు సంబంధించి ఇన్నాండ్ల తర్వాత రష్మిక ట్విటర్ (ఎక్స్) వేదికగా పోస్టు చేయడంతో ఆమె అభిమానులు పండగ చేసుకుంటున్నారు. వీడియోలు, పోస్టులు, మీమ్స్ రూపంలో ఆమెకు అండగా ఉన్నామనే సంకేతాలు ఇచ్చారు. కాగా, రష్మిక ట్వీట్‌కు లక్షల్లో వ్యూస్ రాగా, వేలల్లో కామెంట్లు వస్తున్నాయి.



# రవితేజతో జోడీగా...

'సప్త సాగరదాచే ఎల్లో' చిత్రం ద్వారా కన్నడంలో మంచి గుర్తింపును సంపాదించుకుంది రుక్మిణి వసంత్. తెలుగులో ఈ చిత్రం 'సప్తసాగరాలు దాటి' పేరుతో విడుదలైన ఆదరణ సొంతం చేసుకుంది. ఈ సినిమాలో రుక్మిణి అందంతో పాటు తనదైన అభినయంతో మెప్పించింది. ప్రస్తుతం ఈ భామకు కన్నడ ఇండస్ట్రీలో భారీ అవకాశాలొస్తున్నాయి. తాజా సమాచారం ప్రకారం ఈ భామ తెలుగులో రవితేజ సరసన నటించబోతున్నట్లు తెలిసింది. వివరాల్లోకి వెళితే.. యువ దర్శకుడు అనుదీప్ కేవీతో రవితేజ ఓ చిత్రాన్ని చేయబోతున్నారని తెలిసింది. త్వరలో ఈ చిత్రానికి సంబంధించిన ప్రకటన వెలువడుతుందని అంటున్నారు. ఈ సినిమాలో రుక్మిణి వసంత్‌ను నాయికగా ఖరారు చేయబోతున్నారని తెలిసింది. కామెడీ యాక్షన్ ఎంటర్‌రైనర్‌గా ఈ చిత్రాన్ని తెరకెక్కించబోతున్నట్లు తెలిసింది. ఈ సినిమాతో పాటు విజయ్ దేవరకొండ హీరోగా గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో తెరకెక్కుతున్న స్పై థ్రిల్లర్ చిత్రంలో కూడా నాయికగా రుక్మిణి వసంత్ పేరు పరిశీలనలో ఉన్నట్లు సమాచారం.



# సినిమా బడ్జెట్ వెయ్యి కోట్లా?

'ఆర్ఆర్ఆర్' సినిమాతో అగ్ర దర్శకుడు రాజమౌళి ప్రపంచవ్యాప్తంగా సినీ ప్రేమికుల హృదయాలను గెలుచుకున్నారు. ఈ నేపథ్యంలో మహేష్‌బాబుతో రాజమౌళి తెరకెక్కించబోతున్న పాన్ వరల్డ్ సినిమా విశేషాల గురించి ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. మహేష్‌బాబు తొలి పాన్ ఇండియా చిత్రమిదే కావడం ఆయన అభిమానుల్లో మరింత ఉత్సాహాన్ని నింపుతున్నది. ఈ సినిమా స్క్రిప్ట్ వర్క్ మొత్తం పూర్తయిందని రాజమౌళి తండ్రి, రచయిత విజయేంద్రప్రసాద్ ఇటీవల ఓ ఇంటర్వ్యూలో వెల్లడించారు. ప్రపంచాన్ని చుట్టి వచ్చే ఓ సాహస వీరుడి కథగా ఈ సినిమాను తెరకక్కించబోతున్నారని సమాచారం. జంగిల్ అడ్వెంచరస్ మూవీగా హాలీవుడ్ స్థాయి హంగులతో తీర్చిదిద్దబోతున్నారని , ఈ సినిమాకు దాదాపు 1000కోట్ల బడ్జెట్ అవుతుందని అంచనా వేసినట్లు తెలిసింది. ఈ చిత్రాన్ని శ్రీదుర్గా ఆర్టస్‌పతాకంపై కెఎల్ నారాయణ నిర్మించనున్నారు. తాజా సమాచారం ప్రకారం ఈ సినిమా నిర్మాణంలో మరికొందరు భాగస్వాములయ్యే అవకాశం ఉందని చెబుతున్నారు. ఓ దిగ్గజ ఓటీటీ సంస్థ కూడా ఈ సినిమా ప్రొడక్షన్‌లో పాలుపంచుకోవాలనే ఆలోచనతో ఉందట. అయితే ఈ వార్తలన్నీ సోషల్ మీడియా వేదికగా ప్రచారంలో ఉన్నవేనని, వీటిలో వాస్తవమెంతో తెలియాలంటే చిత్ర బృందం నుంచి అధికారిక ప్రకటన రావాల్సిందేనని అభిమానులు అనుకుంటున్నారు. ఈ సినిమాకు సంబంధించిన వివరాలను దర్శకుడు రాజమౌళి త్వరలో వెల్లడించే అవకాశం ఉంది.

Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Publishedat # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com